

నేటి దినపత్రిక

# సూర్య

శుక్రవారం
16 ఫిబ్రవరి
2024
పేజీలు 12

ప్రకాశం
బాపట్ల


ఒక వైపు అధికార పార్టీ అడ్డంకులు.. పోలీసుల ఆంక్షలు.. చంద్రబాబు రాక కోసం తెలుగు తమ్ముళ్ల ఎదురుచూపులు.. సభకు అన్ని ఏర్పాట్లు పూర్తి కావడంతో బాపట్ల పార్లమెంట్‌లో నూతనోత్సాహం.. సమస్యలు ఎదురైనా సభను విజయవంతం చేసేందుకు తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ ఇన్‌ఛార్జి, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్‌లు కదంతొక్కి ముందుకు సాగుతూ రా..కదిలిరా అని పిలుపునిస్తున్నారు.

# ఇంకొల్లుకు 'రా.. కదలిరా'

**ఇవీ హైలెట్స్**

- సభా ప్రాంగణానికి తారకరామ విజయభేరి ప్రాంగణం వేదికగా నామకరణం చేశారు.
- 20 ఎకరాలలో బహిరంగ సభా వేదిక ఏర్పాటు.
- వి ఐ వి ల కోసం ప్రత్యేక ఏర్పాట్లు, ఏడు చోట్ల పార్కింగ్ ఏర్పాట్లు
- లక్షన్నర మంది హాజరవుతారని నేతల అంచనా

**సూర్యప్రతినిధి, ఒంగోలు**

'రా.. కదలిరా' సభకు పోలీసులు అడగడుగనాఅడ్డంకులు సృష్టిస్తున్నారు. 17న ఇంకొల్లులో జరిగే సభకు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పాల్గొననున్నారు. కార్యక్రమం జరగకుండా ఉండేందుకు అధికార పార్టీ పెద్దల ఆదేశాలతో నిర్వహణ ఏర్పాట్లకు పోలీసులు అడ్డు తగులుతున్నారు. చంద్రబాబు నాయుడు పాల్గొనే ఈ కార్యక్రమం జరగకుండా నిలిపివేసేందుకు కుట్రలు పన్నుతున్నారు. ఇప్పటికే సభను విజయవంతం చేసేందుకు తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ ఇన్‌చార్జ్, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆధ్వర్యంలో ఏర్పాట్లు శరవేగంగా జరిగి ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఏర్పాట్లను అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్‌తో పాటు పార్లమెంట్ పరిధిలోని టిడిపి నాయకులు దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. అధికార పార్టీ వ్యవస్థలను అడ్డుపెట్టుకొని వైకాపా చేస్తున్న రాజకీయ కుట్రలను ఎదుర్కొంటామని ఎమ్మెల్యే సాంబశివరావు పేర్కొన్నారు. సభకు ఏర్పాట్లు పూర్తయిన తర్వాత అడ్డంకులు సృష్టిస్తున్న ప్రభుత్వం పోలీసుల సహకారంతో తన మార్కు రాజకీయానికి తెర లేపిందన్నారు. దేవాదాయశాఖ అధికారుల ఫిర్యాదుల పేరుతో ఆటంకాలు సృష్టించి సభ ఏర్పాట్ల పనులు నిలిపివేయాలంటూ పోలీసులు హుకుం జారీ చేస్తున్నారని కానీ అధికారంతో సభను అడ్డుకోలేరని చంద్రబాబునాయుడు కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేస్తామని పార్టీ వర్గీయులు అంటున్నారు. అధికార పార్టీ కుట్రలు మిగతా 3లో







17న జరిగే సభకు ఎన్ని ఆంక్షలు విధించినా తరలిరండి

సభ జరగనివ్వకుండా రంగంలోకి అధికార పార్టీ పెద్దలు

పోలీసుల ద్వారా ఆంక్షలు.. ఏర్పాట్లు నిలిపివేయాలని హుకుం

ఏమాత్రం లెక్కచేయని తెదేపా నేతలు, చకచకా ఏర్పాట్లు

సభ విజయవంతంపై ప్రత్యేక దృష్టిసారించిన నాయకత్వం

కుట్రలు మానకుంటే ప్రజాక్షేత్రంలో తీవ్ర పరిణామాలు: ఏలూరి

దగ్గరుండి ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఎమ్మెల్యేలు ఏలూరి, గొట్టిపాటి

చంద్రబాబు రాకతో బాపట్ల పార్లమెంట్ తెదేపాలో జోష్

# సీఎం జగన్‌కు షాక్

తెదేపాలోకి బాచిన చెంచు గరటయ్య, కృష్ణచైతన్యలు

వైకాపా విస్మరించడంతో నమ్ముకున్న వారి కోసం చేరిక

తెదేపాకు కంచుకోటగా మారిన అద్దంకి

చంద్రబాబును కలసిన గరటయ్య, కృష్ణచైతన్య

17న రా..కదలిరాలో చంద్రబాబు సమక్షంలో చేరిక





**సూర్యప్రతినిధి, ఒంగోలు**

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి బిగ్ షాక్ తగిలింది. నాలుగున్నరేళ్ల పార్టీ కోసం సేవలందించిన వారిని విస్మయించిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి ఆ కుటుంబం గట్టి దెబ్బకొట్టింది. తమను నమ్ముకున్న వారి కోసం కీలక నిర్ణయం తీసుకున్నారు. దీంతో ఆ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీకి కంచుకోటగా మారింది. అద్దంకిలో గత కొన్ని నెలల వరకు వైకాపాకు పెద్దదిక్కుగా ఉన్న బాచిన చెంచుగరటయ్య, ఆయన కుమారుడు కృష్ణచైతన్య ఈనెల 17న తెలుగుదేశంలో చేరనున్నారు.

అద్దంకి నియోజకవర్గంలో రాజకీయ పరిణామాలు వైకాపా అధిష్టానికి గట్టి షాక్‌ను ఇచ్చాయి. ఇటీవల వరకు అద్దంకి వైకాపాకు పెద్దదిక్కుగా ఉన్న బాచిన చెంచు గరటయ్య, ఇన్‌ఛార్జ్‌గా పనిచేసిన కృష్ణచైతన్యలు ఈనెల 17న ఇంకొల్లులో జరిగే రా..కదలిరాలో నారా చంద్రబాబునాయుడు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరనున్నారు. గత కొన్నేళ్లుగా బాచిన కుటుంబం వైకాకు సేవలందించిన వారికి వైకాపా అధినాయకుడు జగన్ మోహన్‌రెడ్డి తీసుకున్న నిర్ణయానికి బదులుగా బాచిన కుటుంబం తమ సత్తాను చాటేందుకు పాతగూడు అయిన తెలుగుదేశం పార్టీలో చేరనున్నారు. దీంతో అద్దంకి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీకి కంచుకోటగా మారింది.

**డాక్టర్ చెంచు గరటయ్య రాజకీయ ప్రస్థానం**

ప్రజానాయకుడిగా పేరు పొందిన మిగతా 3లో






# 'గొట్టిపాటి'కి జైకొట్టిన వైకాపా నేతలు

ఎమ్మెల్యే రవికుమార్ ఆధ్వర్యంలో టిడిపిలోకి భారీగా చేరికలు

ఎమ్మెల్యే బాలినేని అనుచరుడు అట్లా చిన వెంకటరెడ్డి సహా, ఎంపిపిలు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, మాజీ సర్పంచ్‌లు

గొట్టిపాటి ఆధ్వర్యంలో చంద్రబాబు సమక్షంలో చేరిక - అధిష్టానం ఇబ్బందులు పెట్టినా గొట్టిపాటి నాయకత్వానికే జై

టిడిపిలోకి చేరేందుకు సిద్ధమవుతున్న మరికొన్ని మండలాల నాయకులు



**సూర్యప్రతినిధి, ఒంగోలు**

ఆ నియోజకవర్గంలో అతన్ని ఎన్నో ఇబ్బందులు పెట్టారు.. వ్యాపారాలపై దాడులు చేశారు.. ఆర్థికంగా దెబ్బతీశారు.. కానీ ప్రజలు, ఆ నాయకుడి వర్గీయులే కాక వైకాపాకు చెందిన నాయకులు సైతం ఆయన నాయకత్వాన్ని జై కొడుతున్నారు.. అద్దంకి నియోజకవర్గంలో బలమైన నాయకుడిగా ఎదిగిన అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ ఆధ్వర్యంలో సంతమాగులూరు మండలానికి చెందిన వైకాపా నాయకులు తెలుగుదేశం పార్టీలో చేరి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ నాయత్వాన్ని బలపరుస్తున్నారు.

సార్వత్రిక ఎన్నికలకు సమయం దగ్గరపడే కొద్దీ అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ బలానికి వైకాపా అధిష్టానానికి ముచ్చెమటలు పడుతున్నాయి. అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటిని రాజకీయంగా వైకాపా అధిష్టానం ఇబ్బందులకు గురిచేసింది. ఆయన వ్యాపారాలు, క్వారీలపై దాడులు చేయించింది. ఆర్థికంగా నష్టపరిచింది. కానీ ఎమ్మెల్యే రవికుమార్ ఎక్కడా వైకాపా ఒత్తిడులకు తలొగ్గలేదు. తనను నమ్ముకున్న పార్టీ వర్గీయులు, ప్రజల కోసం ఎన్ని ఇబ్బందులు ఎదరైనా ఎదురొడ్డి నిలుచున్నారు. ఎమ్మెల్యే రవికుమార్‌కు మిగతా 3లో

## పారదర్శకతకు పెద్దపీట



బాపట్ల,మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ఎన్నికల నిఘా వేదిక రాష్ట్ర కన్వీనర్, ఫోరం ఫర్ బెటర్ కార్యదర్శి పి. సి.సాయిబాబు ఎన్నికల బాండ్లపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సాయిబాబు మాట్లాడుతూ ఎన్నికల బాండ్లపై గురువారం సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పు పారదర్శకతకు పెద్దపీట వేస్తుంది అన్నారు. ఎన్నికల బాం డ్లు రాజ్యాంగ విరుద్ధమని కోర్టు ప్రకటించడం హర్షనీ యం. ప్రజాస్వామ్య దేశాలలో ప్రజలకు అన్ని విషయాలు తెలియాలి. ఎన్నికల బాండ్ల వివరాలు ప్రజలకు వెల్లడి చేయాలని కోర్టు తీర్పు చెప్పడం ముదావహం. రాజ్యాంగంలోని ఆర్టికల్ 19 (1)(ఏ)లో పేర్కొన్న విధంగా ప్రజల స్వేచ్ఛకు, సమాచార హక్కుకు భంగం కలుగరా దని కోర్టు భావించడం ఆహ్వానించదగ్గ పరిణామం. రాజకీయ పార్టీలకు భారీ ఎత్తున విరాళాలు ఇస్తున్న కార్పొరేట్ కంపెనీల వివరాలు ప్రజలకు తెలియాల్సి ఉంది. అసలు రాజకీయ పార్టీలు కూడా తాము సమాచా ర హక్కు చట్టం పరిధిలోకి రామని భీష్మించుకు కూర్చో వడం కూడా అభిలషనీయం కాదు అని తెలియజేశారు.

## జర్నలిస్ట్ మీద దాడి చేసిన,గొడ్డలి పార్టీ గూండా లను అరెస్ట్ చెయ్యాలి

-వేల్పూరి శ్రీనివాసరావు డిమాండ్.



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: పల్నాడు జిల్లా అమరావతి మండలం మల్లాది గ్రామంలో ఇసుక అక్రమ రవాణాను బయట పెట్టిన, అమరావతి ఈనాడు దినపత్రిక విలేకరి పరమేశ్వరరావు మీద దాడి చేసిన గొడ్డలి పార్టీ గుండా లను వెంటనే అరెస్టు చేయాలని సౌత్ ఇండియన్ కాపు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వేల్పూరి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. గురువారం భట్టిప్రోలులో ఆయన విలేకరులతో మాట్లాడుతూ గతంలో వైయస్ రాజశేఖర రెడ్డి, ప్రస్తుతం జగన్ లు ఇద్దరూ జర్నలిస్ట్ ల మీద నల్ల చట్టాలు తీసుకుని రావడం సిగ్గుచేటన్నారు.పల్నాడు ఎస్ పి.రవి శంకర్ రెడ్డి నిర్లక్ష్యంగా ఉన్నందున మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ,జర్నలిస్ట్ ల మీద, జనసేన,బిజెపి నాయకుల మీద దాడులు జరుగుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.డిజిపి రాజేంద్రనాథ్ రెడ్డి వైసిపి కార్యకర్త గా,జగన్ భజన చేయడం పోలీసు వ్యవస్థకు సిగ్గుచేటన్నా రు. ప్రభుత్వం మీద,జర్నలిస్ట్ సంఘాలు చేసే పోరాటాలకు సంపూర్ణ మద్దతు ఇస్తామని వేల్పూరి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

## మృతురాలి పార్థివ దేహానికి నివాళులర్పించిన టీడీపీ శ్రేణులు



భట్టిప్రోలు,మేజర్ న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు దళితవాడకు చెందిన,తెలుగుదేశం పార్టీ నాయకులు మండ్రు దానియేలు,తల్లి అనారోగ్య కారణాలతో గురు వారం ఉదయం మరణించారు.ఆమె పార్థివ దేహాన్ని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయి బాబా తదితర పార్టీ నాయకులు సందర్శించి శ్రద్ధాంజలి ఘటించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు కుక్కలు వెంకటేశ్వరరావు,మాజీ మండల వైస్ ఎంపీపీలు యడ్ల జయశీలరావు,కనపర్తి సుందర్రావు,కంభం సుధీర్,డొక్కు శ్రీనివాసరావు,ఇబ్రహీం బేగ్(బుజ్జి) తదితరులున్నారు.

# అధికారుల నిర్లక్ష్యం... భవనం శిథిలావస్థకు చేరింది







రేపల్లె, మేజర్‌న్యూస్: రేపల్లె పట్టణంలో గల ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో గతంలో తరగతులు నిర్వహించేందుకు ఏర్పాటు చేసిన భవన సముదాయం నేడు పిచ్చి మొక్కలు మొలవడంతో శిథిలావస్థకు చేరడంతో ప్రజలు విమర్శనాస్త్రాలు గుప్పిస్తున్నారు ప్రస్తుతం ఆ భవనం నిర్మించాలంటే సుమారు కోటి రూపాయలు ఖర్చు అవుతుందని నిత్యం కళాశాలలో అధ్యాపక బృందాలు ఈ భవనంపై పిచ్చి మొక్కలు మొలుస్తూ భవనం పగిలిపోవడ పగిలిపోవడం గమనించి కూడా మొక్క అప్పుడు తొలగించకుండా ఇప్పటివరకు ఉంచడంతో మొక్క మాను అయ్యి నేడు భవనం పడిపోవటానికి నాంది పలుకుతుంది కళాశాల ఆవరణలో వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేసి నిత్యం వేల సంఖ్యలో వాకింగ్ చేస్తూ పాదచారులు ఏ భవనం పరిస్థితి చూసి అధికారులు ఎందుకు ఇంత నిర్లక్ష్యం వహిస్తున్నారు అని విమర్శలు చేస్తున్నారు ఇంతటి విలువైన భవనాన్ని శిథిలావస్థకు చేరుతున్న పట్టించుకోకపోవడం వారి అసమర్థతకు నిదర్శనం అని బాహాటంగా విమర్శిస్తున్నారు కొందరు అయితే ఇవే తరగతి గదులలో చదువుకొని పరీక్షల రాసి నా అనుభవాన్ని నెమరు వేసుకుంటూ తమలో తాము బాధపడుతూ అధికారులు ఎప్పటికైనా గుర్తించి పిచ్చి మొక్కలు తొలగించి ఆ భవనాన్ని మరమ్మతులు చేపించి తరగతి గదులకు ఉపయోగించాలని ఈ తరగతి గదులు చదువుకున్న వారు నేడు ఉన్నత పదవులు అనుభవిస్తున్నారని తెలిపారు.

## శివాలయం పునర్నిర్మాణం శంకుస్థాపన పూజలో కోన దంపతులు





బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణంలో వేంచేసి ఉ న్న శ్రీ సోమేశ్వర స్వామి వారి దేవస్థానం పునర్నిర్మాణ శం కు స్థాపన కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ శాసనసభ సభ్యులు కోన రఘుపతి వారి సతీమణి కోన రమాదేవి పాల్గొ ని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోన దంపతులను వేదమంత్రాలతో ఆహ్వానించి సన్మానించారు ఆలయ కమిటీ సభ్యులు మరియు ఈవో.ఈ సందర్భంగా దేవస్థానం ఈవో వెంకటేశ్వర్లను శాలువాతో సన్మానించి శ్రీ లక్ష్మీ పద్మావతి వెంకటేశ్వర స్వామి చిత్రపటం జ్ఞాపిక బహు కరించిన బాపట్ల శాసనసభ్యులు కోన రఘుపతి దంపతులు.

## నేడు విజయవాడలో జరిగే కాపు సమావేశాన్ని విజయవంతం చేయాలి



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: విజయవాడలో శు క్రవారం జరగనున్న కాపు ప్రతినిధుల సమావే శాన్ని విజయవంతం చేయాలని అఖిలభారత కాపు జాగృతి అధ్యక్షురాలు కమ్మెల రజిని శ్రీని వాసరావు గురువారం తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎస్ ఎస్ కన్వెన్షన్ హాల్(పీవీపీ మాల్ రోడ్డు ఎదురుగా లబ్బీపేట, విజయవాడ) ,నందు జరిగే కాపు,మున్నూరు కాపు,బలిజ, తెలగ,తూర్పు కాపు,ఒంటరి కులస్తులందరూ ఈ సమావేశా నికి విధిగా హాజరు కావాలని ఆమె కోరారు.ప్రతినిధుల సభకు విశ్రాంత ఐఏఎస్ అధికారి పి రామ్మోహనరావు, విశ్రాంత ఐఆర్ఎస్ అధికారి రంగిశెట్టి మంగబాబు,కాపు జాగృతి,రాష్ట్ర కాపు జేఏసీ అధ్యక్షులు చందు జనార్ధన్, మరియు ఆకుల రామకృష్ణ,వాసు రెడ్డి ఏసుదాసు,తోట రాజీవ్,ఎం సాయి సుధాకర్, ముత్యాల రామదాసు,ఆరేటి ప్రకాష్,నల్లా విష్ణులు పాల్గొని మన కులస్తులపై ప్రభుత్వాలు ఏ విధంగా చిన్న చూపు చూస్తున్నాయో,దీనిపై ఏ విధంగా ముందుకు సాగాలోవివరిస్తారని ఆమె పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ,బీసీ, మైనారిటీ వారితో మమేకమై రాజ్యా ధికార దిశగా పయ నించాలనిఆమె కోరారు. సమావేశంలో జిల్లా నాయ కులుజొన్న రాజేష్,బెల్లపు యశ్వ ంత్,చందు సుధాకర్,పిరాటి శ్రీధర్,గరికపాటి సాయి,కుంచె శంకర రావు,యర్రంశెట్టి కరుణ శ్రీనివాసరావు,లంకా మురళి,లంకా ప్రసాద్,లంకోజి మల్లేశ్వరరావు,పద్యాల గోపాలరావు,కూరేటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు డిఎస్పి టి. వెంకటేశులు



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణ పరిసర ప్రాంతాలలో యాత్రికులు బస చేస్తున్న లాడ్జిలను అసాంఘిక కార్యక్ర మాలకు తావు లేకుండా లాడ్జిలోని రికార్డులను పరిశీలించి తనిఖీలు నిర్వహించారు బాపట్ల పోలీస్ యంత్రాంగం. ఆధార్ కార్డు జిరాక్స్ కాపీ తీసుకొని రూములు ఇవ్వాలని వారి వివరాలు రికార్డులో పొందుపరచాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా బాపట్ల డిఎస్పి మాట్లాడుతూ బాపట్ల సబ్ డివిజన్ పరిధిలో పోలీసుల నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు. బార్ షాపుల యజ మానులు రాత్రి 11 లోపు షాపులు మూసివేయా లని.ప్రజలు ఎవరు కూడా బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిం చరాదని.మద్యం తాగి వాహనాలు నడిపితే వాహనాలు సీజ్ చేసి కేసులు నమోదు చేసి కోర్టుకు హాజరుప రుస్తాం. అర్ధరాత్రి సమయాలలో యువకులు విచ్చలవిడిగా తిరిగితే సహించేది లేదు.అత్యవసర పరిస్థితుల్లోనే ఎవరైనా బయ టకు రావాలి.వచ్చే సమయంలో గుర్తింపు కార్డు వెంట ఉం డాలి.పనులు చూసుకుని వెంటనే నివాసాలకు వెళ్లిపో వాలి. సబ్ డివిజన్ పరిధిలోని పట్టణాలలో,రూరల్ ప్రాంతా లలో ఎవరైనా అనుమానాస్పదంగా తిరిగి సంచరిస్తే పోలీసులకు ప్రజలు సమాచారం అందించి సహకరించాలి. ఎవరు కూడా వివాదాలలో తలదుర్చకుండ ప్రశాంతమైన జీవితం గడపాలి. వివాదాలలో తల దూర్చి శాంతి భద్రతకు ఆటంకం కలిగిస్తే ఎంతటి వారినైనా వదిలిపెట్టే ప్రసక్తి లేదు. రాత్రుల సమయాలలో ఎవరైనా రహదారులలో తిరిగిన, షాపులు తెరిచి ఉంచిన చర్యలు తీసుకోవాలని అన్నారు. తనిఖీల్లో భాగంగా అధికారులు సమావేశం నిర్వహించి బాపట్ల పట్టణ సీఐ శ్రీనివాసులు,రూరల్ సిఐ శ్రీహరి,రూరల్ సర్కిల్ సీఐ హజరత్ బాబు, సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.

## సైకోను సాగనంపేందుకు రా కదలి రా సభలు



రేపల్లె మేజర్‌న్యూస్: సైకో పాలనను సాగనంపేందుకు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు రా కదలి రా అంటూ పిలుపు నిచ్చారని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి నల్లపాటి రామచంద్ర ప్రసాద్ అన్నారు. పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ఈనెల 17న బాపట్ల పార్లమెంట్ పరిధిలో రా కదలిరా బహిరంగ సభను ఇంకొల్లులో నిర్వహించనున్నట్లు తెలిపారు. వైసీపీ దౌర్జన్యాలు అరాచకాలను ప్రజలకు తెలియజేసి, సైకో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అనుసరిస్తున్న దౌర్జన్యకాండను ఎండ కట్టి ప్రజలను చైతన్యం చేసేందుకు అవిశ్రాంతంగా పోరాడుతున్నారన్నారని చెప్పారు. వైసిపి దౌర్జన్యాలు ఎదుర్కొంటూ జిల్లాలో తెలుగుదేశం పార్టీ మహాశక్తిగా ఆవిర్భవించిందన్నారు. వైసిపి ప్రభుత్వం ప్రతిపక్షం పై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని మండిపడ్డారు. రా కదలిరా పేరుతో అధినేత చంద్రబాబు నాయుడు తారకరామా విజయభేరి ప్రాంగణంలో ఈ నెల 17న సభ నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ సభకు పార్లమెంటు పరిధిలోని ఏడు నియోజకవర్గాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రా కదలిరా సభతో వైసిపి ప్రభుత్వ పతనానికి నాంది పలకాలన్నారు. కార్యక్రమంలో టీడీపి పట్టణ అధ్యక్షుడు జిపి రామారావు, నాయకులు జీవి నాగేశ్వరరావు, వి సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల సమయంలో గొడవలొద్దు

- ఎస్ఐ వెంకట కృష్ణయ్య



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలోని గ్రామాలలో చిన్నపాటి విషయాలుకు గొడవలు పడి తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని ఎస్ఐ వెంకట కృష్ణయ్య కోరారు. మండలంలోని పోలవరం, శంకరాపురం, ఊళ్ళగల్లు గ్రామాలను ఎస్ఐ గురువారం సందర్శించారు. ఆయా గ్రామాలలోని పోలింగ్ స్టేషన్‌లను ఆయన పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మహిళ సంరక్షణ అధికారులు పాల్గొన్నారు.

## నేడు భట్టిప్రోలు మండల టీడీపీ సమావేశం



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మం డల తెలుగుదేశం పార్టీ కార్యకర్తల విస్తృ తస్థాయి సమావేశం శుక్రవారం జరుగు తుందని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక కూరగాయల మార్కెట్ వద్దనున్న ఆర్య వైశ్య కళ్యాణ మండపంలో ఉదయం గం 11లకు జరిగే ఈ సమావేశానికి రాష్ట్ర మాజీ మంత్రి,తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు నక్కా ఆనంద బాబు ముఖ్యఅతిథిగా పాల్గొంటారని తెలిపారు.ఈ సమా వేశానికి మండల పరిధిలోని పార్టీ నాయ కులు కార్యకర్తలు క్లస్టర్ కన్వీనర్లు,పార్టీ అభిమా నులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.

# 'గొట్టిపాటి'కి జైకొట్టిన వైకాపా నేతలు



**మొదటి పేజీ తరువాయి** ఉన్న ప్రజామద్దతుతో వైకాపా వేసిన కుట్రలన్నీ పటాపంచలయ్యాయి. తాజాగా ఎమ్మెల్యే గొట్టిపాటి నాయకత్వానికి ఆకర్షితులైన అద్దంకిలోని వైకాపా నాయకులు టిడిపిలో చేరేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్న తరుణంలో సంతమాగులూరు మండలానికి చెందిన వైకాపా నాయకులు ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ ఆధ్వర్యంలో ఉండవల్లిలోని చంద్రబాబు నివాసంలో తెలుగుదేశంపార్టీలో చేరారు. గొట్టిపాటి వెంట తెలుగు దేశం పార్టీలో చేరిన వారిలో ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని ప్రధాన అనుచరుడిగా ఉన్న వైకాపా రాష్ట్ర కార్యదర్శి అట్లా చినవెంకటరెడ్డి ఉన్నారు.

**తెలుగుదేశంలో చేరిన వైకాపా వారిలో....**

సంతమాగులూరుకు చెందిన వైకాపా రాష్ట్ర కార్యదర్శి అట్లా చిన వెంకటరెడ్డి, ఏల్చూరుకు చెందిన మాజీ సొసైటీ ప్రెసిడెంట్ దుద్దెల గాలయ్య, సీనియర్ నాయకులు దేవరపల్లి అంజిరెడ్డి, తక్కెళ్లం దేసింగరాజు, కుంచల నారాయణ, నాసరపు శ్రీనివాసరావు, వెల్లలచెరువు వైకాపా సీనియర్ నాయకులు ఆలూరి శ్రీనివాసరావు, తమ్మిశెట్టి సుబ్బయ్య, సంతమాగులూరు వైకాపా మాజీ మండల అధ్యక్షులు అట్లా పెద వెంకటరెడ్డి, సజ్జాపురం సొసైటీ ప్రెసిడెంట్ ఇంజం ఆదిరెడ్డి, పట్టెపురం కనుమూరి ప్రసాద్, పాతమాగులూరు బీసీయూత్ లీడర్ వెంకటకోటేశ్వ రరావు, సీనియర్ నాయకులు ముచ్చునూరి శ్రీనివాసరెడ్డి, కొమ్మలపాడు కోఆప్షన్ మెంబర్ వయ్యకంటి మస్తాన్‌వలి, కొప్పరానికి చెందిన మల్లయ్య యాదవ్, రేషన్ డీలర్ గోపాలక్రిష్ణ, సీనియర్ నాయకులు తమ్మిశెట్టి సుబ్బయ్య, పాతమాగులూరుకు ముచ్చునూరి శ్రీనివాసరెడ్డి, ఎంపిపి ఎనుబర్ల యలమంద, ఎంపిటిసిలు పిట్టముడుసు వెంకారావు, మోదేపల్లి శ్రీనివాసరావు, మేకల లక్ష్మీరెడ్డి, కొప్పాల ఫరీద్‌బీ, షేక్ ఆదంషఫీ, పాలెపోగు రమాదేవి, గడిపూడి విజయ్, మందలపు లీల, కొమరగిరి హేమలత, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు సన్నెబోయిన గురుయాదవ్, సర్పంచ్‌లు ముప్పాళ్ల గోవిందమ్మ, మర్లపాటి రంగనాథ బాబు, జిర్రా విజయ్‌బాబు, షేక్ సైదాబీ, పుచ్చకాయల నాగేశ్వరరావు, బొమ్మినేని నారాయణ, మాజీ సర్పంచ్‌లు గూళ్ల ఏడుకొండలు, ముప్పవరపు కృష్ణయ్య, జిర్రా బాబురావు, అనంతవరపు ఒకియ్య, జమ్ముల నాగరాజు, ఉప సర్పంచ్‌లు ఐనాల గోపికృష్ణ, కంభంపాటి రామయ్య, కంచేటి మాధవి, నాగభైరవ సాగర్, షేక్ మాబుసైదా, ధూళిపాళ్ల పవనకుమారిలు ఉన్నారు.

## సీఎం జగన్‌కు షాక్

మొదటి పేజీ తరువాయి డాక్టర్ బాచిన చెంచుగరటయ్య 1974లో జనతా పార్టీ ద్వారా రాజకీయ ప్రవేశం చేసిన ఆయన 1978లో ఆ పార్టీ తరపున పోటీ చేసి ఓటమి చెందారు. 1980లో కొరిశపాడు సమితి అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. 1982లో నందమూరి తారక రామారావు స్ఫూర్తితో తెలుగుదేశం పార్టీలో చేరి 1983 ఎన్నికల్లో పోటీ చేసి ప్రత్యర్థి కరణం బలరామకృష్ణమూర్తి పై విజయం సాధించారు. 1985లో జరిగిన ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ తరపున పోటీ చేసి కాంగ్రెస్ అభ్యర్థి జాగర్లమూడి హనుమయ్యపై విజయం సాధించారు. 1989లో జాగర్లమూడి రాఘవరావు చేతిలో ఓటమి చెందారు. ఆ తర్వాత 1994, 1999 ఎన్నికల్లో వరుసగా కాంగ్రెస్ అభ్యర్థి జాగర్లమూడి రాఘవరావుపై విజయం సాధించారు. 2004 ఎన్నికల్లో పర్చూరు నియోజకవర్గం నుంచి తెలుగుదేశం పార్టీ తరపున పోటీ చేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దగ్గుబాటి వెంకటేశ్వరరావు చేతిలో ఓటమి చెందారు. 2008లో కాంగ్రెస్ పార్టీలో చేరి అద్దంకి నియోజకవర్గంలో పనిచేశారు. 2009 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్ విజయానికి కృషి చేశారు. 2010లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం అనంతరం జగన్మోహన్ రెడ్డి సమక్షంలో వైకాపాలో చేరారు. 2014లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో వైకాపా అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్ విజయానికి కృషి చేశారు. 2019లో తెదేపా అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్ పై వైకాపా తరపున పోటీ చేసి ఓటమి చెందారు.

**కృష్ణచైతన్య కష్టాన్ని గుర్తించని వైకాపా**

బాచిన చెంచు గరటయ్య తనయుడు కృష్ణచైతన్య 2020లో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు వైకాపా అద్దంకి నియోజకవర్గ బాధ్యతలు చేపట్టారు. 2021లో ఆంధ్రప్రదేశ్ శాప్ నెట్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించారు. రెండేళ్ల క్రితం జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో నియోజకవర్గంలోని ఐదు మండలాల ఎంపీపీలు, జడ్పిటిసిలు అద్దంకి పురపాలక సంఘంతో పాటు 90 శాతం పైగా సర్పంచ్ పదవులను తన అనుయాయులకు దక్కే విధంగా విశేష కృషి చేశారు. అద్దంకి పురపాలక సంఘం అభివృద్ధిలో తన వంతు పాత్రను పోషించారు. పార్టీ ఆవిర్భావం నుంచి జెండా మోసిన బాచిన చెంచు గరటయ్య ఆయన కుమారుడు కృష్ణచైతన్య ఇరువురికి పార్టీ అధిష్ఠానం మొండిచేయి చూపింది. దీనికి తోడు ఇటీవల కృష్ణచైతన్య గ్రానైట్ క్వారీలపై విజిలెన్స్ అధికారులు దాడులు చేశారు. తప్పని పరిస్థితుల్లో తన అనుచరులతో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటుచేసుకొని తెదేపాలో చేరేందుకు నిర్ణయం తీసుకున్నారు. ఇందులో భాగంగా తండ్రీ కొడుకులు ఇద్దరు కలిసి బుధవారం ఉండవల్లిలోని చంద్రబాబు నివాసానికి చేరుకున్నారు. చంద్రబాబుతో పలు అంశాలపై మాట్లాడారు. ఈనెల 17న ఇంకొల్లులో జరిగే రా..కదలిరాలో చంద్రబాబు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరనున్నారు.

# ఇంకొల్లుకు 'రా.. కదలిరా'





**మొదటి పేజీ తరువాయి** మానకుంటే ప్రజాక్షేత్రంలో తీవ్రపరిణామాలు ఉంటాయని హెచ్చరిస్తున్నారు.

**టిడిపిలో జోష్**

ఇంకొల్లులో జరిగే రా.. కదలిరాలో టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు పాల్గొంటున్న తరుణంలో బాపట్ల పార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజకవర్గాలలోని తెలుగు దేశం నాయకులు, కార్యకర్తలలో నూతనోత్సాహం నెలకొంది. ఇప్పటికే సభకు అన్ని ఏర్పాట్లను టిడిపి నాయకులు పూర్తి చేశారు. చంద్రబాబుకు ఘన స్వాగతం పలికేందుకు అడుగడుగునా భారీ ఫ్లెక్సీలు, తోరణాలతో స్వాగత ఏర్పాట్లు చేశారు. ఎటుచూసినా పసుపుమయంగా ఆ ప్రాంతాలను మార్చారు. చంద్రబాబు పాల్గొనే రా..కదిలిరా కార్యక్రమానికి సుమారు లక్షన్నర మంది వరకు పార్టీ శ్రేణులు, ప్రజలు పాల్గొనే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఈ మేరకు భారీగా ప్రజలు, పార్టీ వర్గీయులు తరలివచ్చేందుకు ఏర్పాట్లు చేశారు. సభకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లను నాయకులు దగ్గరుండి పరిశీలిస్తున్నారు.

**సభ నిర్వహించి తీరుతాం: ఏలూరి**

'రా కదలిరా' సభకు ఎన్ని అడ్డంకులు సృష్టించినా నిర్వహించి తీరుతామని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంటు అధ్యక్షులు పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. కావాలని రాజకీయంగా సభను అడ్డుకోవడం సమంజసం కాదన్నారు. సభను అడ్డుకోవాలని చూస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. అన్ని అనుమతులతో దరఖాస్తు చేసినా అధినేత చంద్రబాబు పర్యటనను ప్రభుత్వం అడ్డుకోవాలని ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు. అన్ని అనుమతులకు దరఖాస్తు చేసినట్లు తెలిపారు. గతంలో నారా లోకేష్ యువగళం పాదయాత్రను కూడా అడ్డుకున్నారని ఆయన గుర్తు చేశారు. సభను అడ్డుకునేందుకు ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసినా సభను నిర్వహించి తీరుతామని అన్నారు.

**అడ్డంకులు సృష్టించిన ముందుకెళ్తాం: ఎమ్మెల్యే**

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు పాల్గొనే రా..కదలిరాకు అడ్డంకులు సృష్టించినా ముందుకు వెళ్లి సభను విజయవంతం చేస్తామని అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. చట్ట ప్రకారం ప్రతిపక్ష నేత సభకు అనుమతినివ్వాల్సిన ప్రభుత్వం అడ్డంకులు సృష్టించడంపై ఆయన విస్మయం వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వం ప్రతిపక్షం లేకుండా చేయాలని చూస్తుందని అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ దుయ్యబట్టారు.

గడచిన నాలుగు సంవత్సరాలల్లో ప్రభుత్వం ఎన్నో అడ్డంకులు సృష్టించిందని తెలిపారు. ప్రభుత్వ పనితీరుని ఎండగట్టేందుకు వస్తున్న చంద్రబాబు సభను ప్రభుత్వం అడ్డుకోవడానికి ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ఎట్టి పరిస్థితుల్లో సభను విజయవంతం చేస్తామని స్పష్టం చేశారు.

# అభివృద్ధినిచూడండి ఆశీర్వదించండి :ఎమ్మెల్యే అన్నా



మార్కాపురం, మేజర్ న్యూస్: అభివృద్ధిని చూసి ఆశీర్వదించాలని అసత్య ప్రచారాలు చేసే వారి మాటలు నమ్మొద్దని మార్కాపురం సెవెన్ హిల్స్ హెటల్లో గురువారం నాడు ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మార్కాపురం నియోజకవర్గ గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిపక్షాలు వైసీపీ ప్రభుత్వం పై బురదజల్లే కార్యక్రమంలో భాగంగా అభివృద్ధి ఎక్కడ అని అడుగుతున్నారని మార్కాపురంలో వైద్య కళాశాల మంజూరు చేసి నిర్మాణంలో ఉన్న విషయం కానీ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి వెలుగొండ ప్రారంభించి ప్రస్తుత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో రెండు సొరంగపు పనులు పూర్తి చేయడం అభివృద్ధి కాదా అని ప్రశ్నించారు. మరోవైపు ప్రతి గ్రామపంచాయతీ పరిధిలో సచివాలయ భవనాలను నిర్మించి, అందుకు అనుగుణంగా వ్యవసాయ, వైద్య ,పశు ఇతర అనుసంధాన భవనాలను నిర్మించి, సంబంధిత సమస్యల కోసం లబ్ధిదారులు అర్జీదారులు మండల కార్యాలయాలు చుట్టూ తిరగకుండా, అక్కడికక్కడే సమస్యలు పరిష్కరించే విధంగా భవనాలు నిర్మించడం అభివృద్ధి కాదా అని తెలియజేశారు. వైకాపా పార్టీ కుల మతాలకు సంబంధించిన పార్టీ కాదని అందరి పార్టీ అని అన్నారు. సంక్షేమ పథకాలను నేరుగా లబ్ధిదారుల అకౌంట్లోకి చేరుస్తుంటే ఓర్వలేని ప్రతిపక్ష నాయకులు తమకు ఓట్లు రావేమోనన్న భయంతో అసత్య ప్రచారాలు చేస్తున్నారని, కావున అభివృద్ధిని సంక్షేమ పథకాలను తిరిగి వైసిపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకునేలా ప్రతి ఒక్కరు ఒక కార్యకర్తల పనిచేసి ముందుకు నడవాలని పిలుపునిచ్చారు. అలాగే ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో తాను గత రెండు పర్యాయాలు గిద్దలూరు నియోజకవర్గము నుండి ఎమ్మెల్యేగా ఎన్నిక కావడం అది కాకుండా 2019 ఎన్నికల్లో తమ నాయకుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి పై నమ్మకం తాము నిత్యం ప్రజలకు సేవ అందిస్తామన్నా విశ్వాసంతోనే తనకు సుమారు 80000 పైన మెజారిటీ ఇచ్చి ఎమ్మెల్యేగా ఎన్నుకోవడం జరిగిందని నిత్యం ప్రజల్లో ఉంటూ నెలలో 25 రోజులు పాటు సమస్యల పరిష్కారం కోసం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందించాలని అయితే నేడు ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు మార్కాపురం నియోజకవర్గ నుండి వైసిపి అభ్యర్థిగా పోటీ చేయడానికి సిద్ధం కావడం జరిగిందని తెలియజేశారతెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ, మార్కాపురం ఏఎంసి చైర్మన్ ఏ వన్ గ్లోబల్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఎం షంషీర్ అలీబేగ్, మార్కాపురం మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.


**GIDDALUR NAGARA PANCHAYAT**

E-Procurement tender notice Roc. No. 48/2022/E1, Dt.15.02.2024

Nit No. 67/2023-24/E1 to 69/2023-24/E1,

Dated. 15/02/2024 (3 works)

General Fund - Rs. 20.00 Lakhs (3 Works)

Further Details can be seen at 'e' procurement Market place in www.eprocurement.ap.gov.in officer inviting bids Commissioner, Giddalur Nagara Panchayat, Giddalur, Andhra Pradesh.

Ph : 8978382340

Commissioner
Giddalur Nagara Panchayat



**మున్సిపల్ కార్యాలయం - అద్దంకి**

ఆర్.ఓ.సి. నెం. : 76/2020/ఎ1 తేది : 13-02-2024

**బహిరంగ వేలం పాటల ప్రకటన**

అద్దంకి మున్సిపాలిటి ఏరియాలో 2024-25వ సంవత్సర మునకు అనగా తేది : 01-04-2024 నుండి 31-03-2025 వరకు రోడ్డు మార్జిన్ / మార్కెట్ బయట రుసుములు (ఆసీలు) వసూలు చేసుకొనుటకు గాను తేది : 20-02-2024 సాయంత్రం 4.00 గంటలకు అద్దంకి మున్సిపల్ కార్యాలయము నందు బహిరంగ వేలం పాట జరుగును. సదరు పాటలో పాల్గొన దలచిన వారు రూ.50,000/-లు ధరావత్తుగా చెల్లించి రూ.2,00,000/- బ్యాంక్ లేదా ఇంటి పై సాల్వెన్సీ సర్టిఫికేట్ దాఖలు చేసి పాటలో పాల్గొనవలసి యున్నది. వేలం పాట నియమ నిబంధనలు కార్యాలయ పనివేళల యందు అడిగి తెలుసుకొనవలసినదిగా తెలియజేయడమైనది.

గమనిక : ఎటువంటి కారణము చూపకుండానే పాటను వాయిదా వేయుటకు లేదా రద్దు పరుచుటకు కమీషనర్ వారికి అధికారము కలదు.

కమీషనర్,
అద్దంకి మున్సిపాలిటి.

## చంద్రబాబు నాయుడు సభకు పార్టీ శ్రేణులు తరలిరావాలి



వేమూరు(భట్టిప్రోలు),మేజర్‌న్యూస్: బాపట్ల పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో ఇంకొల్లు లో జరిగే రా! కదలి రా!కార్యక్రమానికి వేమూరు నియోజకవర్గం నుండి పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో తరలి రావాలని మాజీ మంత్రి,టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు నక్కా ఆనంద బాబు పిలుపునిచ్చారు.గురువారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో వేమూరు మండల తెలుగుదేశం పార్టీ కార్యకర్త ల విస్తృతస్థాయి సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ అధినేత చంద్ర బాబు నాయుడు ఈనెల 17వ తేదీన బాపట్ల పార్లమెంటు పరిధిలోని ఇంకొల్లు లో జరిగే ఎన్నికల ప్రచార సభలో పాల్గొంటారని,ఈ కార్యక్రమానికి పార్టీ శ్రేణులు తరలిరావాలన్నారు. అందుకోసం పార్టీ నాయకులకు గ్రామాల వారిగా కార్యకర్తలతో చర్చించుకుని సమయత్తం అవ్వాలని విజ్ఞప్తి చేశారు.పార్టీ బాపట్ల పార్లమెంటరీ అధికార ప్రతినిధి జొన్నగడ్డ విజయబాబు మాట్లాడుతూ,పార్టీ నాయకులు గ్రామాల్లో పార్టీ కార్యకర్తలు సమావేశాలు ఏర్పాటు చేసి చర్చించుకుని వాహనాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు.వేమూరు మండలం నుంచి అధిక సంఖ్యలో కార్యకర్తలు తరలి వెళ్లే విధంగా పనిచేయాలని సూచించారు. సమావేశంలో చిట్టా బత్తిన చిట్టిబాబు,మండల పార్టీ అధ్యక్షుడు దండే సుబ్బారావు,రైతు విభాగం నాయకులు అమ్మిశెట్టి కిషోర్, షేక్ హనీఫ్, దొప్పలపూడి సుధాకర్, వేల్పుల జయప్రకాష్, మన్నే పసి, లంకోజి మల్లేశ్వర రావు పాల్గొన్నారు.

## తహసిల్దార్‌ను కలిసిన బీజేపీ నాయకులు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన తహసిల్దార్ ఎం.సిద్దార్థని మర్యాద పూర్వకంగా తహసిల్దార్ ఆఫీస్ నందు జిల్లా బీజేపీ అధికార ప్రతినిధి డాక్టర్ జెవి నారాయణ, జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు, గిద్దలూరు పట్టణ బీజేపీ అధ్యక్షుడు అపిసెట్టి ఉదయ్ శంకర్, జిల్లా మైనార్టీ అధ్యక్షులు ఎస్.కె ఖాదర్ వలీ షఫీ, జిల్లా బీజేపీ కార్యవర్గ సభ్యులు ముప్పూరి శ్రీనివాసులు కలిసి పట్టణ సమస్యలను వివరించి వాటి పరిష్కారం కోసం సత్వరమే చర్యలు తీసుకోవాలని కోరారు.

## ప్రతి ఒక్కరులో ఆధ్యాత్మిక చింతన పెంపొందాలి



కర్లపాలెం, మేజర్‌న్యూస్: ప్రతి ఒక్కరులో ఆధ్యాత్మిక చింతన పెంపొందాలని శాసనసభ్యులు కోన రఘుపతి అన్నారు.కర్లపాలెం పంచాయతీ ఎంపీ రాజుపాలెం గ్రామానికి చెందిన సచివాలయం కన్వీనర్ ఆట్ల నాగిరెడ్డి ఆధ్వర్యంలో అగ్రహారంలోని శ్రీ గంగ గౌరీ సమేత బదరి కేదారేశ్వర స్వామి శివాలయంలో జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమాలలో ఎమ్మెల్యే కోన రఘుపతి పాల్గొన్నారు. అనంతరం ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ దొంతిబోయిన సీతారామిరెడ్డి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు ఎల్లావుల ఏడుకొండలు, పార్టీ నాయకులు నాగేశ్వరరెడ్డి, పెద్ద శ్రీనివాస రెడ్డి, బెనర్జీ, సాగర్, అయ్యప్ప, రత్నం తదితరులు ఉన్నారు.

# రైజ్‌లో రహదారి భద్రతపై అవగాహన





ఒంగోలు, మేజర్‌న్యూస్: టంగుటూరు మండలంలోని వల్లూరు సమీపంలోని రైజ్ కృష్ణసాయి గ్రూప్ ఇంజనీరింగ్ కళాశాలలో ఏపీయంయస్ఐ ట్రాన్స్పోర్ట్ అథారిటీ వారు, రైజ్ ఎన్ఎస్ఎస్ సంయుక్తంగా రహదారి భద్రత, ట్రామా అను అంశాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేసినట్లు కళాశాలల కరెస్పాండెంట్ సిద్దా హనుమంతరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రిమ్స్ హాస్పిటల్ నుండి డాక్టర్ నామినేని కిరణ్ కుమార్ (ప్రొఫెసర్ అండ్ హెడ్ ఆఫ్ డెంటిస్ట్రీ, జిజిహెచ్, జియంసి ఒంగోలు), రోడ్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ జగదీశ్ (రోడ్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ ప్రకాశం జిల్లా) విచ్చేసి విద్యార్థులకు రోడ్ భద్రత కొరకు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. డాక్టర్ నామినేని కిరణ్ కుమార్ మాట్లాడుతూ నేడు ఎంతోమంది రోడ్ ప్రమాదాలలో మరణిస్తున్నారని సగటున 44శాతం ద్విచక్ర వాహనదారులు, 62శాతం రోడ్ ప్రమాదాలలో 45 సంవత్సరాలలోపు వారు చనిపోతున్నారని, దీనికి గల ప్రధాన కారణం, సెల్ఫోన్ డ్రైవింగ్, మాదకద్రవ్యాలు సేవించి బండి నడపడం, హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించకపోవడం లాంటి పలు కారణాల వలన రోడ్ ప్రమాదాలు జరుగుతున్నాయని, విద్యార్థులకు తెలియ చేశారు. ప్రమాదానికి గురైన వారిని ఆలా ప్రథమ చికిత్స ద్వారా బతికించవచ్చు అను అంశాలను పిపిటి ద్వారా వివరముగా తెలియచేశారు. జగదీష్ మాట్లాడుతూ నేడు ఆర్‌టిఎ చట్టాలు చాల పవర్ ఫుల్‌గా ఉన్నాయని ఎవ్వరు కూడా వాటిని అధికమించి ప్రవర్తించరాదనీ, విద్యార్థులు ముఖ్యంగా హెల్మెట్ ధరించాలని ట్రిబుల్ రైడింగ్ చేయరాదని, ప్రాణాపాయస్థితిలో ఉన్న వారిని రక్షించినట్లయితే వారికీ ఇప్పటి చట్టాల ప్రకారం ఎలాంటి ఇబ్బంది ఉండదని, అపోహలను వీడి తోటి వారిని రక్షించేందుకు అందరు ముందుకు రావాలని విద్యార్థులందరి చేత ప్రతిజ్ఞ చేపించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ డాక్టర్ భాస్కర రావు, ప్రిన్సిపాల్ డాక్టర్ సుబ్రహ్మణ్యం, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ సంపత్ కుమార్, వెంకట్ రావులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాజుపాలెంలో వైసీపీని వీడిన 150 కుటుంబాలు



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మండలంలోని రాజుపాలెం గ్రామంలో ఒక బలమైన రాజకీయ వర్గం గత ఎన్నికల్లో వైసీపీకి పూర్తిగా పనిచేసే త్వరలో త్వరలో ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీలో 150 కుటుంబాలు బుధవారం రాత్రి 150 కుటుంబాలకు చెందిన తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు ఆనంద ఉత్సాహాలతో ఎర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గూడూరు ఎరిక్షన్ బాబును ప్రత్యేకంగా ఆహ్వానించి ఆయన చేత టిడిపి కండువాలు వేయించుకుని పార్టీలో చేరారు. త్రిపురాంతకం మండలంలో మొట్టమొదటి నుంచి కూడా కాంగ్రెస్ పార్టీకి మద్దతిస్తూ ఆ పార్టీనే గ్రామస్థాయి నుండి నియోజకవర్గ జిల్లా స్థాయి వరకు సార్వత్రిక ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీకే గ్రామంలోని మెజార్టీ సభ్యులు మద్దతు ఇచ్చి కాంగ్రెస్ పార్టీని గెలిపించు కుంటున్నారు. ఆ తరువాత వైఎస్ జగన్మోహన్ రెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం నుండి వైయస్సార్ పార్టీకే మద్దతు ఇచ్చి గెలిపించారు. వడియారాజులు టిడిపి జనసేన సంయుక్తంగా భారీ ఎత్తున సభ నిర్వహించి తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షుడు మేకల వలరాజు మాజీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి మాజీ సర్పంచులు ఏడుకొండలు చలమయ్య వెంకటేశ్వర్లు నాసరరెడ్డి అల్లూర రెడ్డిల ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారు వీరిలో కొందరు జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ గౌతమ్ రాజ్ ఆధ్వర్యంలో జనసేనలో చేరారు. ఇది ఇలా ఉంటే గతంలో తెలుగుదేశంలో వైసీపీకి మద్దతు ఇచ్చి తిరిగి సొంతగూటికి చేరుకోవడంతో తెలుగుదేశం పార్టీకి కొంతమేర కార్యకర్తల్లో ఉత్సాహం పెరిగింది. త్రిపురాంతకం మండలం లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఆ తర్వాత తెలుగుదేశం పార్టీ ఉన్నప్పుడు వైఎస్ఆర్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ పార్టీల ఆ గెలుపు కోసం ఎన్నికల హామీలే తప్ప చేసిన అభివృద్ధి లేదని ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని తిరిగి తెలుగు దేశం పార్టీ అధికారంలోకి వస్తే మండలం అభివృద్ధి చెందుతున్న ఆశాభావంతో నాయకులు ప్రస్తుతం పార్టీలో చేరారు.

## జగన్ ను ఇంటికి పంపటానికి రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారు: మల్లాది



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: నిత్యవసరాల సరుకులు ధరలు పెంచి మధ్యతరగ కుటుంబాలపై అధిక భారం మోపిన జగన్ ను ఇంటికి పంపటానికి రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మల్లాది రామకృష్ణ అన్నారు. మండలంలో ఆళ్లవారిపాలెం పంచాయతీలు రెండో రోజు బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమాన్ని మండల టిడిపి నాయకులు మంగళవారం నిర్వహించారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వస్తే మధ్యతరగతి కుటుంబాలకు జరిగే మేలును ప్రజలకు వివరిస్తూ మేనిఫెస్టో పత్రాలను పంచుతూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ జగన్మోహ న్ రెడ్డి పాలనలో ఏ ఒక్క వర్గానికి చెందిన వారు సంతోషం గా లేరు కరెంటు చార్జీలు, నిత్యవసర సరుకులు పెంచి మధ్యతరగతి కుటుంబాల నడ్డి విరిచారని ఆయన తెలి పారు. ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ రాష్ట్ర ప్రజల జీవితాలతో ఆడుకుంటున్నారా అని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ ఉయ్యూరు. శివకృష్ణ, కూరేటి రామదాసు, కూరేటి శ్యాము, ఉప్పల నాగేశ్వరరావు, బండారు ప్రభు, గాజులు ఓంకారం, గొల్లపూడి మధు, రామకృష్ణ, పవన్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పురణ కాలక్షేప మండపము నిర్మించుటకు
# విరాళాలు సమకూర్చండి: చాపల సుబ్రమణ్యం



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల శాసనసభ్యుల సహకారంతో సత్రమునకు వాయువ్యము నందు పురణ కాలక్షేప మండపము నిర్మించుటకు కమిషనర్ దేవాదాయ ధర్మాదాయ శాఖ గొల్లపూడి వారి రూ. కోటి రూపాయలు (1,00,00,000/-) సిజిఎఫ్ సాన్సన్ కాబడియున్నది అని తెలిపారు. ఈ సందర్భంగా డి. వెంకటేశ్వర్లు ఈవో మాట్లాడుతూ బాపట్ల పట్టణంలో గల తూర్పు సత్రమును 1850 సంవత్సరంలో పేరం గురుడాచలం నాయుడు నిర్మించియున్నారు. సొంత ఇల్లు లేని వితంతువులకు ఆశ్రయము కొరకు, పేద విద్యార్థులకు ఉపకార వేతనము( ఆర్థిక సహాయము ) చేయుటకు సదరు సత్రమునందు అపరకర్మల షెడ్డు నిర్మించు సుమారు 100 సంవత్సరములు పైబడి ఉన్నందున శిధిలావస్థకు చేరి ఉన్నది. ప్రస్తుతము సదరుసత్రంలో ఖాళీ స్థలము నందు కృతువులు ( అపర కర్మలు ) నిర్వహించుటకు చాలా కష్టంగా ఉన్నందున సదరు కార్యక్రమములను సక్రమంగా నిర్వహించను గాను మ్యాచింగ్ కంట్రిబ్యూషను.25,00,000/- లు దాతల ద్వారా విరాళములు సేకరించవలసి ఉన్నది. కావున ఈ కార్యక్రమంలో భాగస్వాములు అయి తమ వంతు విరాళములు సమర్పించి తగు రసీదును పొందవలసినదిగా తెలియజేశారు.ఫోన్ నెంబర్ :9492474136 తెలుపగలరు. ఈ కార్యక్రమంలో చాపల సుబ్రమణ్యం, చిలకమర్తి శ్రీరామ శర్మ, ఇనుప గోళ్ళ రంగారావు, కొండముది మారుతి, మాడసాని సుధాకర్, పడాల మురళీ రామ్, బొమ్మిశెట్టి రత్న గుప్తా, గోపాలం రెడ్డయ్య, గంటా సాయిబాబు పాల్గొన్నారు.

## నిమ్మ తోటలు పరిశీలన



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కొండారెడ్డిపల్లి, గాయంవారిపల్లి గ్రామాల్లో గురువారం నిమ్మతోటలు మండల ఉద్యానశాఖాధికారి ఎమ్.అంజలి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె నిమ్మతోటలలో ఎక్కువగా ఆకుముడత గజ్జితెగులు ఆకుముడత ఆశించి ఆకుపై తెల్లటి వంకరటింకరగ ఏర్పడి ఆకుముడతలు పడి గర్జితెగులు ఎక్కువగా ఆశించి ఆకులు రాలిపోవడం గమనించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె రైతులతో మాట్లాడుతూ పురుగును గమనించిన వెంటనే వేపనూనె 10,000 పి.పి.యం. 5 మిల్లీ లీటర్లు ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని, ఈ పురుగు ఉధృతి కొనసాగినప్పుడు ప్రొఫెనోఫాసో ఇసి, ఇమిడాక్లోపిడ్ 17-8 ఎస్ఎల్ ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని ఎండు తెగులు నివారణకు బైటాన్స్ 3గ్రా లేదా రెడొమిల్ గోల్డ్ 1.50 లీటరు నీటికి కలిపి మొక్కల మొదలును తడిచే విధంగా 15 రోజులు ఒకసారి పిచికారి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ సహాయకులు సాయి, ఏడుకొండలు, రైతులు పాల్గొన్నారు.

## నేడు 17వ వార్డులో బూచేపల్లి ఎన్నికల ప్రచారం



దర్శి, మేజర్‌న్యూస్: దర్శి నగర పంచాయతీ లోని 17వ వార్డులో బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి పాల్గొంటారని వ్యక్తి గత కార్యదర్శి సందిరెడ్డి నరేంద్ర రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ పాల్గొంటారని తెలిపారు. అనంతరం సాయంత్రం కురిచేడు మండలంలోని పడమర నాయుడు పాలెంలో మన దర్శి మన శివన్న కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. వైకాపా నాయకులు, కార్యకర్తలు, బూచేపల్లి అభిమానులు పాల్గొనాలని నరేంద్ర కోరారు.

## మంచినీటి సమస్య పరిష్కారానికి ప్రణాళికలు సిద్ధం

రేపల్లె, మేజర్‌న్యూస్: గ్రామపంచాయతీలో ప్రతి ఒక్క ఇంటికి మంచినీటి సరఫరాను చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేసి ఆచరణలోకి తీసుకువస్తున్నామని పెటేరు గ్రామ సర్పంచ్ కనపర్తి వసుమతి అన్నారు. గురువారం స్థానిక ఆంజనేయ స్వామి కాలనీలో మంచినీటి పైప్ లైన్ నిర్మాణం నిమిత్తం భూమి పూజ చేసి అనంతరం ఆమె మాట్లాడుతూ తాము సర్పంచిగా పోటీ చేయడానికి ముందు గ్రామంలో ఏమైతే వాగ్దానాలు చేసామో వాటిని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ రావు సహకారంతో నెరవేరుస్తున్నామని తెలిపారు ప్రతివార్డులో మంచినీటి సరఫరా చేసి రానున్న వేసవిలో ఎవరు ఇబ్బందులు పడకుండా తగు చర్యలు చేపడుతున్నామని ఆమె అన్నారు వైయస్సార్ పార్టీ గ్రామ ఇంచార్జ్ కనపర్తి రవికిరణ్ మాట్లాడుతూ మండలంలో మేజర్ పంచాయతీ అయినా పేటేరు పంచాయతీలో గత పాలకుల అ శ్రద్ధ వల్ల నిలిచిపోయిన ప్రతి పనిని పూర్తి చేసి ప్రజలకు సహాయ సహకారాలు అందిస్తున్నామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బుడేకీ వైసీపీ నేతలు ఘన నివాళి



మార్టూరు, మేజర్‌న్యూస్: ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన షేక్ మహమ్మద్ బుడే సంస్కార సభకు హాజరైన మండల వైకాపా నేతలు ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పఠాన్ కాలేషా వలి, కారుచోలా సులేమాన్, మహమ్మద్ రషీద్, సర్పంచ్ రాజా నాయక్, కన్నెగంటి శ్రీనివాసరావు, ఉపసర్పంచ్ కాకోల్ రామారావు, జాష్టి బాబు, మోషే నాయక్ పాల్గొన్నారు.

## నూతన యస్ఐ ప్రేమ్ కుమార్‌ను కలిసిన సర్పంచ్ మద్దిశెట్టి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ఇటీవల స్థానిక పోలీసుస్టేషన్ యస్ఐగా భాద్యతలు స్వీకరించిన జి.ప్రేమ్ కుమార్ ను మండలంలోని వెంగనగుంట గ్రామపంచాయితీ సర్పంచ్ మద్దిశెట్టి శైలజ నరసింహ మర్యాదపూ ర్వకం గా కలిశారు. గురువారం స్థానిక పోలీసు స్టేషన్లో యస్ఐ ను కలిసి శాలువాతో సత్కరించి అభినందన శుభాకాం క్షలు తెలిపారు. ఈ సందర్భంగా పంచాయితీ పరిధిలో వివాదాలకు తావులేకుండా అందరూ కలసికట్టుగా ఐకమత్యంతో ఉండాలని శాంతిభద్రతలకు సహకరించా లని యస్ఐ ప్రేమ్ కుమార్ సర్పంచ్ మద్దిశెట్టికి సూచించారు.

## ప్రభుత్వ ఉద్యోగులు రెండవరోజు నిరసన



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: డిమాండ్ల సాధనకు ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ ఉద్యోగ సంఘాల సంయుక్త కార్యాచరణ కమిటీ ఆదేశాలమేరకు రెండవ రోజు గురువారం భోజనవిరామ సమయంలో మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాల వద్ద ఉద్యోగులు, ఉపాధ్యాయులు పలువురు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద పలువురు మాట్లాడుతూ మధ్యంతర భృతి అమలుచేసి కొత్త డిఏలు చెల్లించాలని ఓపియస్ అమలు చేయాలని పిఎఫ్ ఋణ సౌకర్యం కల్పించాలని ఆరోగ్య కార్డుల ద్వారా ఉచిత వైద్యసేవలు అందించాలని ఉద్యోగులకు నివేశనస్థలాలు మంజూరు చేయాలని తమ సమస్యలు పరిషరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ ఉపాధ్యాయ నాయకులు రమేష్, పి.మాలకొం డయ్య, సుధీర్, చంద్రశేఖర్, మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

# చంద్రబాబు తోనే రాష్ట్రం అభివృద్ధి



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు మన రాష్ట్రానికి ఎంతో అవసరమని జడ్పిటిసి సభ్యులు టిడిపి నాయకుడు నర్రా సుబ్బయ్య, మండల పార్టీ అధ్యక్షుడు ఓగిపోయిన వెంకట యాదవ్ అన్నారు. మండలంలోని నిజాంపట్నం పంచాయితీ మరక వారిపాలెం, కోసూరు వారి పాలెం గ్రామాలలో ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ ఆదేశాల మేరకు బాబు షూరిటీ-భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని మహిళలు, పురుషులు వారికి నీరాజనాలు పలికారు. ప్రతి రైతు, పేదవాడు స్వేచ్ఛగా జీవించాలంటే చంద్రబాబు నాయుడిని మనమంతా ముఖ్యమంత్రి చేయాలన్నారు. టిడిపి జనసేన పార్టీలకలిసి ప్రకటించిన మెనీ ఫేస్టులో సూపర్ సిక్స్ గ్యారెంటీ పథకాలతో మన భవిష్యత్తులో బాగుపడతాయని వారు తెలియజేశారు. మరో సీనియర్ నాయకుడు బొమ్మిడిరామకృష్ణ మాట్లాడుతూ దేశంలో రాజధాని లేని రాష్ట్రం మన ఆంధ్రప్రదేశ్ ఒక్కటేనని ఆయన ఎద్దేవా చేశారు. మొన్నటి వరకు మూడు రాజధానిలను చెప్పిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మరలా ఇప్పుడు ఉమ్మడి రాజధాని హైదరాబాదు అని వారి నాయకుల చేత చెప్పించడం విరుద్ధంగా ఉందన్నారు. ఒక బటన్ నొక్కుడు కార్యక్రమం తప్ప రాష్ట్రంలో ఏమి అభివృద్ధి చేయలేదని ఆయన అన్నారు. ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేసి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని రేపల్లె అనగానే సత్య ప్రసాద్ ని గెలిపించుకున్నామని వారు కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం రాష్ట్ర బీసీ కార్యదర్శి పంతా నీ మురళీధర్ రావు, మాజీ సర్పంచ్ సొంటి శ్రీనివాసరావు, కూచిపూడి మోహన్ రావు, మరక ముసలయ్య, నాయుడు గోపి, ఎల్లారయ్యా, కొండేపు శ్రీనివాసరావు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ,పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ మైత్రి ఫ్యూయల్ ఫీలింగ్ స్టేషన్ ప్రారంభించిన ప్రముఖులు





బాపట్ల టౌన్,మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం సూర్యలంక రోడ్డు ఇండియన్ గ్యాస్ ఆఫీస్ ఎదురు నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ మైత్రి ఫ్యూయల్ స్టేషన్ ప్రారంభోత్సవానికి అతిథులుగా బాపట్ల నియోజకవర్గ శాసనసభ సభ్యులు కోన రఘుపతి వారి ధర్మపత్ని కోన రమాదేవి బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ వేగేశన నరేంద్ర వర్మ పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ రాజకీయ నాయకులు, వ్యాపారవేత్తలు, ప్రముఖులు శ్రీ మైత్రి ఫ్యూయల్ స్టేషన్ వారి బంధువులు అందరూ పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేశారు. ప్రారంభోత్సవంలో భాగంగా బాపట్ల తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వేగేశన నరేంద్ర వర్మ ఫీలింగ్ స్టేషన్ వచ్చిన వాహనాలకు ఇంధనం నింపి యాజమాన్యాన్ని అబ్బురపరిచారు. నాయకుడు కార్మికుడిగా ఇంధనం నింపుతుంటే ఆ సన్నివేశాన్ని చూసిన ప్రజలు నరేంద్ర వర్మకు జేజేలు పలికారు.

## వైవి సుబ్బారెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన షేక్ బుజ్జి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మకర్తల మండలి మాజీచైర్మన్, వైయస్అర్ కాంగ్రెసుపార్టీ రాష్ట్రసీనియర్ నాయకులు వైవి సుబ్బారెడ్డిని మండలంలోని కోవిలంపాడు పంచాయితీ ప్రథమ పౌరుడు, వైసీపి మైనారిటీసెల్ రాష్ట్రకార్యదర్శి షేక్ బుజ్జి(సర్పంచ్) మర్యాదపూర్వకంగా కలిశారు. గురువారం తాడేపల్లిలో క్యాంపు కార్యాలయంలో కలిసి ఇటీవల రాజ్యసభకు ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు అభినందన శుభాకాంక్షలు తెలిపి మిఠాయిలు తినిపించి రానున్నకాలంలో మరింత ఉన్నతపదవులు పొంది రాష్ట్రానికి ప్రజలకు సేవలందించాలని కోరుకుంటున్నట్లు తెలిపి ప్రత్యేక అభినందన శుభాకాంక్షలు తెలిపారు.

## రేపు జరిగే రా కదలి రా సభ విజయవంతం చేయండి:వేగేశ



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్:తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ నాయకులతో కలసి రా కదలి రా సన్నాహక సమావేశం నిర్వహించారు. ముందుగా నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా నరేంద్ర వర్మ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ పీడిత వర్గాలను ఏకం చేసే లక్ష్యంతో తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు రేపు ఇంకొల్లు లో జరిగే రా కదలి రా కార్యక్రమమును విజయవంతం చేయాలనీ అన్నారు.బాపట్ల నియోజకవర్గము నుండి సుమారు 25వేల మందితో రా కదలి రా కార్యక్రమానికి తరలిరావాలని అన్నారు. ఈ కార్యక్రమము లో తానికొండ దయాబాబు,తాత జయప్రకాశ్ నారాయణ,నామన శివన్నారాయణ, తోట నారాయణ,పిల్లి మాణిక్యరావు, వడ్లాణం హరి బాబు, శ్రీనివాస రావు, బాలాజి, ఇమ్మడిశెట్టి మురళి, భూపతి రావు, గొలపల శ్రీనివాస రావు, ముక్కామూల శివ,ఆఫ్జల్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్‌కు ఇబ్బందులు కలుగకుండా చూడాలి: అర్బన్ సీఐ సోమయ్య



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలో ఇష్టారాజ్యంగా తోపుడుబండ్లను వ్యాపారాలు చేసుకునే వారికి తగిన సూచనలు తెలియజేశారు. ఈ సందర్భంగా అర్బన్ సిఐ సోమయ్య మాట్లాడుతూ వ్యాపారస్తులు ఇష్టారాజ్యంగా రోడ్లపై తోపుడు బండ్లు పెట్టుకొని వ్యాపారం చేయడం వలన ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుందని దీనివలన ప్రజలకు తీవ్రమైన ఇబ్బందులు గురవుతున్నారని కావున రోడ్లపై తోపుడుబండ్లను పెట్టి వ్యాపారాలు చేయవద్దని, ప్రజలకు ట్రాఫిక్‌కి ఇబ్బంది కలగకుండా వ్యాపారాలు చేసుకోవాలని వ్యాపారస్తులకు తెలియజేశారు.

# ప్రపంచం గర్వించదగిన ఇంజనీరు నోరి గోపాలకృష్ణమూర్తి : డాక్టర్ పి సి సాయిబాబు



బాపట్ల, మేజర్‌న్యూస్: ప్రపంచ ప్రఖ్యాత ఇంజనీరు గా భారత దేశానికి గర్వకారణంగా నిలిచారు నోరి గోపాలకృష్ణమూర్తి. మేజర్ డ్యాముల నిర్మాణ రూపశిల్పిగా ప్రపంచ స్థాయిలో పేరు గడించారు. బాపట్లలో జన్మించిన నోరి గోపాలకృష్ణమూర్తి ని పద్మభూషణ్. పద్మశ్రీ బిరుదులతో ప్రభుత్వం ఘనంగా సత్కరించింది. ఈనెల 16వ తేదీన ఆయన జయంతి సందర్భంగా ప్రత్యేకం.భారతదేశం గర్వించదగిన ఆణిముత్యాల్లో నోరి గోపాలకృష్ణమూర్తి ఒకరు. ప్రపంచ ప్రఖ్యాత ఇంజనీరుగా సుస్థిర స్థానాన్ని సొంతం చేసుకున్నారు. 1930 లో గిండి కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ నుంచి సివిల్ ఇంజనీరింగ్ లో పట్టభద్రులయ్యారు. చదువులో ఎప్పుడూ ప్రథమ ర్యాంకులు సాధిస్తూ రెండు బంగారు పతకాలు సాధించారు. 1931లో జాతీయ స్థాయిలో జరిగిన పరీక్షల్లో ఏడో ర్యాంకు సాధించి ఇండియన్ సర్వీసెస్ ఇంజనీర్స్ లో చేరారు. ద్వితీయ ప్రపంచ సంగ్రామ సమయంలో పూనా. బెల్గాం ల లో ఏరోడ్రోన్స్ నిర్మాణానికి డిజైనర్ గా వ్యవహ రించారు. భారత దేశంలోని మేజర్ డ్యామ్ ల నిర్మాణానికి విశేషమైన సేవలు అందించారు. మూడున్నర దశాబ్దాల పాటు వివిధ హెూదాల్లో పనిచేసి చీఫ్ ఇంజనీర్ గా, జాయింట్ సెక్రెటరీగా, ఉన్నత పదవులు అధిరోహిం చారు. మహారాష్ట్రలోని కొయినా హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టుల రూపకల్పనలో నోరి ప్రధాన పాత్ర వ్యవహరి ంచారు. ప్రతిష్ఠాత్మకమైన బాక్రానంగల్ ప్రాజెక్టు కు డిజై నర్ గా అద్భుతమైన ఖ్యాతిని సముపార్జించుకు న్నారు అమెరికన్ సొసైటీ ఆఫ్ సివిల్ ఇంజనీరింగ్ సభ్యు లుగా పని చేశారు .అనేక జాతీయ, అంతర్జా తీయ కమిటీలకు చైర్మన్ గా ప్రపంచమంతా పర్యటిం చారు. నోరి గోపాల కృష్ణమూర్తి సేవలకు గుర్తింపుగా ప్రభు త్వం 1963 లో పద్మశ్రీ తోనూ,1972 లో పద్మభూషణ్ తో సత్కరించింది. మేజర్ డ్యాముల నిర్మాణ సేవల ద్వారా అత్యున్నత పురస్కారాలు అందు కున్నారు నోరి గోపాల కృష్ణమూర్తి. ఒక్క భారతదేశంలో నే కాకుండా ప్రపం చం మొత్తం కూడా గర్వించదగిన ప్రఖ్యాత ఇంజనీరు గా పేరు గడించారు. నేడు బాపట్ల నోరి గోపాలకృష్ణ మూర్తి జయంతి కార్యక్రమం నిర్వహిం చేందుకు సన్నా హాలు చేస్తున్నట్లు ఫోరం ఫర్ బెటర్ కార్యదర్శి డాక్టర్ పిసి సాయిబాబు తెలిపారు. పటేల్ నగర్ లోని ఆయన విగ్రహంవద్ద కార్యక్రమం జరుగుతుందని తెలిపారు.

# సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శం..

**– ప్రభుత్వ భవనాల ప్రారంభోత్సవంలో మాజీ మంత్రి బాలినేని, రాష్ట్ర మంత్రి మేరుగ నాగర్జున, జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదు రెడ్డి**



చీమకుర్తి, మేజర్‌న్యూస్ః జాతిపిత మహాత్మాగాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం వాస్తవరూపంలో సుసాధ్యం చేసిన ఘనత ముఖ్యమంత్రి వై.యస్. జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని, సచివాలయ, వాలంటీర్ వ్యవస్థలను ఏర్పాటు చేసి, పరిపాలనను గ్రామ స్థాయికి తెచ్చిన ఘనత వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికే దక్కుతుందని, ఇది దేశానికే ఆదర్శమని మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసులరెడ్డి పేర్కొన్నారు. గురువారం చీమకుర్తి మండలంలోని ప్రభుత్వ భవనాల ప్రారంబోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిదిలుగా మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసుల రెడ్డి, రాష్ట్ర మంత్రి, సంతనూతలపాడు వైఎస్సార్‌సీపి అభ్యర్థి మేరుగ నాగార్జున, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి వైఎస్సార్‌సీపి అభ్యర్థి డాక్టరు.బూచేపల్లి శివప్రసాదు రెడ్డి చేతుల మీదగా కె.వి.పాలెంలో 40 లక్షలతో నిర్మించిన నూతన సచివాలయ భవనాన్ని, రూ.20.80 లక్షలతో రైతు భరోసా కేంద్రాన్ని, రూ.11.50 లక్షలతో బల్క్ మిల్క్ కేంద్రాన్ని, మండల పరిషత్ నిధులు రూ.20 లక్షలతో నిర్మించిన బి.సి.కమ్యునిటీ హాలును, గోనుగుంటలో రూ.40 లక్షలతో సచివాలయ భవనాన్ని, రూ.20.80 లక్షలతో రైతు భరోసా కేంద్రాన్ని, రూ.21.70 లక్షలలో హెల్త్ క్లినిక్, రూ.11.50 లక్షలతో పాలకేంద్రాన్ని,







రామచంద్రాపురంలో రూ.40 లక్షలతో సచివాలయ భవనాన్ని, రూ.20.80 లక్షలతో రైతు భరోసా కేంద్రాన్ని, రామచంద్రాపురంలో రూ.47 లక్షలు మండల పరిషత్ నిధులతో నూతనంగా నిర్మించిన బ్రిడ్జిని ప్రారంబించారు. ఈ సందర్భంగా కె.వి.పాలెంలో నిర్వహించిన సభకు మండల పార్టీ కన్వీనర్ పమిడి వెంకటేశ్వర్లు అద్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసుల రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల భవిష్యత్తు బాగుపడాలన్నా సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అమలు కావాలన్నా ముఖ్యమంత్రిగా వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి రెండోసారి ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో అప్పులు చేశారని అంటున్నారని, దేశంలో అప్పులు లేని రాష్ట్రం చెప్పండిఅని, చంద్రబాబు అప్పులు చేయలేదా అని ఒక్కరికైనా సంక్షేమ పథకాలు అమలు చేశారని ప్రశ్నించారు. జగన్ అప్పులు చేసినా బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం ఖర్చుచేశారన్నారు. సంతనూతలపాడు నియోజకవర్గాన్ని గెలిపించే బాధ్యత బూచేపల్లి కుటుంబానికి ఎంత ఉందో నాకు అంతే ఉందని, సంతనూతలపాడు వైసీపీ అభ్యర్థి మేరుగ నాగార్జునను అత్యదిక మెజారిటీతో గెలిపించాలని,. నాగర్జునను గెలిపించుకోకుంటే తనకు మంత్రి పదవి రాదని ముఖ్యమంత్రి చెప్పినట్లు బాలినేని తెలియజేశారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో 12 అసెంబ్లీ సీట్లు వైసీపి గెలుచుకుంటుదని సర్వేలు చెపుతున్నాయని బాలినేని తెలియజేశారు. రాష్ట్ర మంత్రి, సంతనూతలపాడు వైఎస్సార్‌పార్టీ అభ్యర్థి మేరుగ నాగార్జున మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై.యస్. జగన్‌మోహన్‌రెడ్డి తనను సంతనూతలపాడు వైసీపీ అభ్యర్థిగా నియమిం చారని, బూచేపల్లి అండదండలతో గత 20 రోజులుగా పర్యటిస్తున్నాని, త్వరలో జరగబోయే ఎన్నికలల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి, వేయించి తనను ఎమ్మెల్యేగా, వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సి.ఎం.గా చేయాలని మేరుగ నాగార్జున కోరారు. . రాష్ట్రంలో వైఎస్సార్ సీపీకి ఉన్న ప్రజాబలం మరేపార్టీకీ లేదన్నారు. పార్టీ శ్రేణులంతా కలసి కట్టుగా పనిచేద్దామని, వైఎస్సార్‌సీపి జెండాను సంతనూతలపాడు నియోజకవర్గంలో మళ్లీ ఎగురవేద్దామన్నారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి వైఎస్సార్‌పార్టీ అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే డాక్టరు.బూచేపల్లి శివప్రసాదు రెడ్డి మాట్లాడుతూ నా వల్ల మీ కుటుంబంలో మేలు జరిగితేనే నాకు ఓటు వేయండన్న దమ్మున్న ముఖ్యమంత్రి వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. పార్టీలకతీతంగా రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వై.యస్. జగన్‌మోహన్‌రెడ్డిదేనన్నారు. ఎన్నికల్లో మేరుగ నాగార్జునను అత్యదిక మెజారిటీతో గెలుపించాలని వైఎస్సార్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు, శ్రేణులను కోరారు. తొలుత దివంగత ముఖ్యమంత్రి వై.యస్.రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘననివాళులర్పించారు. కె.వి.పాలెంలో ప్రభుత్వ భవనాలకు స్థలం ఇచ్చిన స్థలదాతలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి యద్దనపూడి శ్రీనివాసరావు, జడ్‌పిటిసి వేమా శ్రీనివాసరావు, పట్టణ పార్టీ అధ్యక్షులు క్రిష్టిపాటి శేఖర్ రెడ్డి, వాకా బసివిరెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు, వైఎస్సార్‌పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం

**నాన్నకు ఒక్క అవకాశం ఇవ్వండి**
**నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తారు**
**బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో**
**మాజీ ఎమ్మెల్యే తనయుడు కందుల విష్ణేష్ రెడ్డి**



పొదిలి, మేజర్ న్యూస్ : రాష్ట్ర అభివృద్ధి నారా చంద్రబాబునాయుడు తోనే సాధ్యమని మార్కాపురం మాజీ శాసన సభ్యులు, నియోజకవర్గ ఇన్చార్జి కందుల నారాయణరెడ్డి తనయుడు విఘ్నేష్ రెడ్డి అన్నారు. గురువారం నాల్గవ వార్డులో రాష్ట్ర కార్యదర్శి గును పూడి భాస్కర్ ఆధ్వర్యంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కందుల విఘ్నేష్ రెడ్డి కి ప్రజలు నీరాజనాలు పలికారు. మహిళలు తిలకం దిద్ది,హారతులు పట్టారు. ఈ సందర్భంగా కందుల ఆయన తనయుడు విగ్నేశ్వర రెడ్డి మాట్లాడుతూ ఒక్క అవకాశం పేరుతో వైసిపి ప్రభుత్వం రాష్ట్రాన్ని సర్వ నాశనం చేసిందని విమర్శించారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా తెలుగుదేశం పార్టీ అధికారం తెచ్చేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. తన తండ్రి కందుల నారాయణరెడ్డి కు నియోజకవర్గ ప్రజలు ఒక అవకాశం కల్పిస్తే నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తారని హామీని ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి కాటూరి పెద్దబాబు, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్ ,రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి ఆవులూరి ఎలమంద, మండల కన్వీనర్లు మీగడ ఓబులరెడ్డి, పట్టణ కన్వినర్ ముల్లా ఖుద్దూస్,జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్, మాజీ సర్పంచ్ లు కాటూరి చినబాబు,స్వర్ణగీత, మాజీ శివాలయం చైర్మన్ సమంతపుడి నాగేశ్వంరావు ,జిల్లా కార్యదర్శి ఎర్రం రెడ్డి వెంకటేశ్వర రెడ్డి, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి షేక్ గౌస్ బాష, మండల ప్రధాన కార్యదర్శి కాటూరి శీను, మండల యూత్ అధ్యక్షులు పోపూరి నరేష్ బాబు, గొట్ల గట్టు సర్పంచ్ పెరికే సుఖదేవ్ ,రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి ఎస్ఎం బాష, జిల్లా లీగల్ సెల్ అధికార ప్రతినిధి షేక్ షాబీర్, మహిళ నాయకురాలు సోమి శెట్టి శ్రీదేవి,మైనార్టీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి షేక్ యాసిన్,మాజీ ఎంపి టిసిలు ఇమాంసాహెబ్, గాలిముట్టి నరసింహారావు, తాతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, మహిళా నాయకులు షేక్ షహనాజ్ బేగం, షేక్ మెహరున్నీసాబేగం,మాజీ టిఎన్ఎస్ఎఫ్ నాయకులు షేక్ షబ్బీర్,మాజీ వార్డు సభ్యులు జ్యోతి మల్లికార్జున, షేక్ షాహిద్, వీరిశెట్టి సురేష్,మైనార్టీ నాయకులు ఖల్నాయక్,షేక్ మౌలాలి,పంచాయతీ జిలానీ,ముల్లా బుచ్చిబాబు,ముల్లా రబ్బానీ, దివ్వెల మురళి, రొల్ల శీను, మావిళ్ళపల్లి వెంకటేశ్వర్లు ఎంపి మాజీ వార్డ్ సభ్యులు షేక్ సందాని బాషా తదితరులు పాల్గొన్నారు.

# ఏల్చూరు బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే గొట్టిపాటి

సంతమాగులూరు, మేజర్ న్యూస్ : మండలంలోని ఏల్చూరు గ్రామం వద్ద బుధవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురు మృత్యువాత పడడం బాధాకరమని స్థానిక శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ అన్నారు నరసరావుపేట ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం పొందుతున్న క్షతగాత్రులను



గురువారం ఆయన పరామర్శించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరసరావుపేట ప్రభుత్వ ఆసుపత్రిలో బాధితులను చేర్పించినప్పటికీ బాధితులకు సరైన వైద్య సదుపాయం అందకపోవడంపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనీసం మృతులకు పోస్టుమార్టం నిర్వహించడంలో అధికారులు విఫలమయ్యారని తక్షణమే బాధితులకు సరైన వైద్యం అందించాలని డాక్టర్లకు ఆయన సూచించారు కేవలం బాధితులకు నొప్పుల బిల్లలు ఇంజక్షన్లు చేసి చేతులు దులుపుకోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు ఈ కార్యక్రమంలో ఆయన వెంట బాపట్ల పార్లమెంటు టిడిపి అధికార ప్రతినిధి తేలప్రోలు రమేష్ బాబు అట్లా చిన్న వెంకటరెడ్డి గొట్టిపాటి చౌదరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# 10 లక్షల రూపాయల ప్యాకేజీ ఉద్యోగాల సాధన ప్రకాశం లక్ష్యం

**- డాక్టర్ విజయ శ్రీనివాస్**

కందుకూరు, మేజర్‌న్యూస్: కష్టేఫలి నానుడికి భాష్యం కార్యరూపం దాల్చేందుకు ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ సదా సిద్ధంగా ఉంటుందని కరస్పాండెంట్ కంచర్ల రామయ్య భరోసా ఇచ్చారు. ప్లేస్ మేంట్స్ కోసం ఇచ్చే క్యాంపస్ రిక్రూట్మెంట్ శిక్షణ తర్వాత విద్యార్థులు నిత్యం ఆయా



అంశాలపై దృష్టి సారిస్తే ఉత్తమ ప్యాకేజీ తో ఉన్నత కంపెనీలలో ఉద్యోగ సాధనకు ప్రకాశం తోడ్పాటు అందిస్తుందన్నారు. గత రెండేళ్లుగా కార్పొరేట్ రంగంలో ఉద్యోగ నియామకాల సంక్షోభం నెలకొని ఉన్న మెజారిటీ ఫైనలియర్ విద్యార్థులను ఉద్యోగ పత్రాలతో పంపడంలో టెక్నికల్ డైరెక్టర్ డాక్టర్ కే.విజయ్ శ్రీనివాస్ విజయ పథం తిరుగులేనిదిగా రామయ్య అభివర్ణించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ రవికుమార్ అధ్యక్షోపన్యాసం చేస్తూ కాలేజీ యాజమాన్యం సాంకేతికంగా విద్యార్థులను బలోపేతంగా తీర్చిదిద్దేందుకు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. గత రెండు వారాలుగా రెండు-మూడు సంవత్సరాలు విద్యార్థులకు క్యాంపస్ రిక్రూట్మెంట్ శిక్షణ ఇస్తున్న మాక్స్ సంస్థ చైర్మన్ కోటిరెడ్డి మాట్లాడుతూ సంకల్పం ఉంటే దేన్నైనా సాధించ వచ్చున్నారు. గత ఐదు సంవత్సరాలుగా



ప్రకాశంలో తమ బృందం విజయవంతంగా శిక్షణ ఇవ్వడం సంకల్ప బలమేనన్నారు. మూడవ సంవత్సరం విద్యార్థులకు శిక్షణ ఇస్తూ నిర్వహించిన పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు ఆయన నగదు బహుమతులు లిచ్చి ప్రోత్సహించారు.

ప్రకాశం టెక్నికల్ డైరెక్టర్ డాక్టర్ కే.విజయ శ్రీనివాస్ మాట్లాడుతూ 10 లక్షల ప్యాకేజీ ఉద్యోగాల సాధన తన లక్ష్యమని విద్యార్థుల హర్ష ద్వానాల మధ్య ప్రకటించారు. దీనికి అనువైన ప్రణాళిక రూపొందించానని, ఇప్పటి మూడవ సంవత్సర విద్యార్థులు ఫైనల్ ఇయర్ లో ఈ లక్ష్యసాధనకు దృష్టి సారించారన్నారు. మల్టీ నేషనల్ కంపెనీలతో పాటు ఫారిన్ కంపెనీలకు అవసరమైన రీతిలో శిక్షణ ఇచ్చి తీర్చి దిద్దుతానని అభయమిచ్చారు. ప్లేస్మెంట్స్ కోఆర్డినేటర్స్ బాలకృష్ణ, కే.కోటయ్య, ఎన్.మాధవరావు, సురేష్, వి.శ్రీనివాస్ రెడ్డి, షరీఫ్ లు పాల్గొన్నారు.

# సమస్యలను పరిష్కరించాలని నల్ల బ్యాడ్జీలతో ఉద్యోగుల నిరసన



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్ జాయింట్ యాక్షన్ కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాల ఎదుట నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రకాశం జిల్లాలో కలెక్టర్ కార్యాలయం దగ్గర ఏపీ జేఏసీ ప్రకాశం జిల్లా శాఖ చైర్మన్ కామ్రేడ్ కూచిపూడి శరత్ బాబు నాయకత్వంలో నల్ల బ్యాడ్జిలతో సుమారుగా 500 మంది ఉద్యోగులు తమ నిరసనను తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి శరత్ బాబు మాట్లాడుతూ ఉద్యోగుల పట్ల ప్రభుత్వం చూపిస్తున్న నిర్లక్ష్య వైఖరి నశించాలని కోరారు. ఈ ప్రభుత్వం ఏర్పడ్డాక డీఏలు గాని, సరెండర్ లీవులు గాని, ఏపీజేఎస్ఐ గాని, జిపిఎఫ్ రుణాలు గాని అంధక అనేక ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ఉద్యోగులు వైద్య సదుపాయ నిమిత్తం ప్రతినెల జీతాల నుండి చందా రూపంలో ప్రభుత్వానికి జమ చేస్తున్నప్పటికి ఉద్యోగులకు వైద్య సదుపాయం అందటం లేదన్నారు. రాబోయే రోజుల్లో ఉద్యోగుల పట్ల వహిస్తున్న ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి తగిన మూల్యం చెల్లించక తప్పదని అభిప్రాయపడ్డారు. రేపు రిమ్స్ ఆసుపత్రి దగ్గర ఉద్యోగులతో నల్ల రిబ్బన్లు ధరించి నిరసన కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. ఆ కార్యక్రమానికి ఒంగోలు తాలూకాలో ఉన్న ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లందరూ హాజరై నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి పట్టణ సంఘ అధ్యక్షులు కామ్రేడ్ మంజేష్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి కోశాధికారి శివకుమార్, కార్యనిర్వాహక కార్యదర్శి ఏడుకొండలు, ఉపాధ్యక్షులు కిషోర్ పట్టణ కార్యదర్శి షరీఫ్, రాష్ట్ర మహిళా కన్వీనర్ మాధవి, కోటేశ్వరమ్మ, ప్రసన్న, విజయ్ సునీల్, ఒంగోలు తాలూకాలోని వైద్య శాఖ, వ్యవసాయ శాఖ, ఆడిట్ శాఖ, సర్వే శాఖ, స్త్రీ, శిశు సంక్షేమ, శాఖ రోడ్లు, భవనాల శాఖ నుంచి ఆయా సంఘ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల నాయకత్వంలో వారి వారి సభ్యులు హాజరవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘ నాయకులైన లక్ష్మీనారాయణ, అమ్మయ్య, పంచాయతీరాజ్ ఉద్యోగుల సంఘం నాయకులు సాగర్ రెడ్డి, పెన్షనర్ల సంఘ నాయకులు అంకిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా నూతన ఎస్పీకి బిల్లా చెన్నయ్య అభినందనలు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : నూతనంగా ప్రకాశం జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన పరమేశ్వర్‌రెడ్డిని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు బిల్లా చెన్నయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. ఎస్పీ ఛాంబర్‌లో కలిసి పుష్ప గుచ్ఛం అందజేసిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్సీలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఎస్పీ దృష్టికి తీసుకెళ్లారు. ఎస్పీని కలిసిన వారిలో రాష్ట్ర ఉపాధ్యక్షులు బత్తుల వెంకట్రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లింగంగుంట కార్తీక్, పాలేటి బాబురావు, మాల మహానాడు కార్యకర్తలు ఉన్నారు. అనంతరం ఒంగోలు డిఎస్పీ కిషోర్ బాబుని కూడా కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలను తెలిపారు.

## ముత్తుముల సమక్షంలో 50 కుటుంబాలతో సహా, మాజీ సర్పంచ్ చేరిక



గిద్దలూరు, మేజర్‌న్యూస్: గిద్దలూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీలోకి వలసలు కొనసాగుతూనే ఉన్నాయి. బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీలో భాగంగా గురువారం రాత్రి గిద్దలూరు మండలం కంచిపల్లె గ్రామంలో పర్యటించిన ముత్తుముల అశోక్‌రెడ్డి సమక్షంలో అదే గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ దప్పిలి శ్రీనివాసరెడ్డి, సోదరుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు దప్పిలి రమణారెడ్డి, అనుచరులు 50 కుటుంబాలతో సహా వైకాపాను వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా అశోక్ రెడ్డి టిడిపి కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వైకాపాను వీడిన వారు మాట్లాడుతూ అరాచక పాలనను ఖండిస్తూ రాబోయే ఎన్నికల్లో వైకాపాను ఓడించేందుకు, గిద్దలూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి అశోక్ రెడ్డి గెలుపు కోసం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపిని వీడి టీడీపీలో చేరిన మాజీ సర్పంచ్ గోతం శేఖర్, వైస్ సర్పంచ్ షేక్ బికారి, కాకర్ల నారాయణ, కాకరాయల రంగనాయకులు, మండల పార్టీ అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి, జడ్పీటీసీ సభ్యులు బుడతా మధుసూధన్ యాదవ్ యాదవ్, మాజీ సర్పంచ్ దప్పిలి భాస్కర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ పాలుగుళ్ళ ప్రతాప్ రెడ్డి, కాపు నాయకులు దుత్తా బాల ఈశ్వరయ్య, రామకృష్ణ యాదవ్, మహానంది, నంది శ్రీను, భూపాల్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## 28వ డివిజన్‌లో 'స్త్రీ శక్తితో శచీదేవి'

ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని 28వ డివిజన్‌లో మహిళలతో మమేకం స్త్రీ శక్తితో శచీదేవి కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి గడపకు తిరుగుతూ స్థానిక ప్రజల సమస్యలను తెలుసుకుంటూ ఇప్పటివరకు డివిజన్లో జరిగిన అభివృద్ధి పనులు గురించి వివరించారు.పనుల గురించి తెలుసుకొని వీలైనంత త్వరగా పూర్తి చేస్తామని అదేవిధంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేద బడుగు బలహీన వర్గాలకు అందిస్తున్న నవరత్న పథకాల గురించి వివరిస్తూ ఈ పథకాలన్నీ కొనసాగాలంటే మరల మన ఒంగోలు నియోజకవర్గానికి బాలినేని శ్రీనివాస రెడ్డిని శాసనసభ్యులుగా గెలుపొందించుకొని తద్వారా మరలా ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని ఎన్నుకోవాల్సిన బాధ్యత మన మీద ఉందని ప్రజలకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ నీలం రాజు, సరోజ, డివిజన్ అధ్యక్షులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, వాసాన్న అభిమానులు పాల్గొన్నారు.

## రామచంద్ర యాదవ్‌పై అక్రమ కేసులు దారుణం

ఒంగోలు, మేజర్‌న్యూస్: భారత చైతన్య యువజన పార్టీ జాతీయ అధ్యక్షులు రామచంద్ర యాదవ్‌పై పుంగనూరు పోలీసులు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆదేశాల ప్రకారం అక్రమ కేసులు పెట్టడం దారుణమని భారత చైతన్య యువజన పార్టీ రాష్ట్ర సమన్వయ సారధి మిరియం శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తీవ్ర ఆవేదన వ్యక్తపరిచారు. పుంగనూరులో ప్రతిపక్షం అనేటువంటిది లేకుండా చేయాలని ఉద్దేశంతో మంత్రి పోలీసుల ద్వారా అక్రమ కేసులు బనాయించడంపై ఎన్నికల కమిషనర్‌కు త్వరలో ఫిర్యాదు చేస్తామని తెలిపారు. తప్పుడు కేసులు బనాయిస్తున్న పోలీసులపై పోలీసు ఉన్నతాధికారులు వెంటనే స్పందించి అక్రమ కేసు నమోదు చేస్తున్న పోలీసులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.

## కర్రా హానోక్ బెంజిమన్‌కు ఏ.ఎన్.యూ. డాక్టరేట్ డిగ్రీ ప్రదానం

### అభినందించిన ఏకేయు వి.సి. ప్రొఫెసర్ మారెడ్డి అంజిరెడ్డి

ఒంగోలు, మేజర్‌న్యూస్: సోషల్ వర్క్ విభాగంలో పరిశోధక విద్యార్థి అయినటు వంటి కర్రా హానోక్ బెంజిమన్‌కు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం డాక్టరేట్ డిగ్రీ ప్రదానం చేశారు. ఆంధ్ర కేసరి విశ్వ విద్యాలయంలో సోషల్ వర్క్ విభాగంలో సహాయ ఆచార్యులుగా పనిచేస్తున్న డాక్టర్ మండే.హర్ష ప్రీతం దేవ్ కుమార్ పర్యవేక్షణలో 'ది ప్రాబ్లమ్స్ ఆఫ్ దళిత్ క్రిస్టియన్స్ ఇన్ గుంటూరు డిస్ట్రిక్ట్' అనే తులనాత్మక అంశం మీద చేసిన పరిశోధనకు గాను హానోక్ బెంజిమన్ కు డాక్టరేట్ డిగ్రీ ప్రదానం చేశారు. పర్యవేక్షకుడు డాక్టర్ హర్ష ప్రీతం దేవ్ కుమార్, పరిశోధక డాక్టరేట్ గ్రహీత కర్రా హానోక్ బెంజిమన్ తదితరులు ఒంగోలులోని ఆంధ్ర కేసరి విశ్వ విద్యాలయం ఉప కులపతి ప్రొఫెసర్ మారెడ్డి అంజి రెడ్డిని గురువారం లాంఛన ప్రాయంగా కలిశారు. డాక్టరేట్ డిగ్రీ పొందిన బెంజిమన్, పరిశోధనలో అన్ని విధాలా ఆయనకు సహకరించిన డాక్టర్ మండే. హర్ష ప్రీతం దేవ్ కుమార్ తదితరులను వి.సి.ప్రొఫెసర్ ఎం.అంజి రెడ్డి హృదయ పూర్వకంగా అభినందించారు.



వారి వెంట ఆంధ్ర కేసరి విశ్వ విద్యాలయంలో సోషల్ వర్క్ విభాగంలో సహాయ ఆచార్యులుగా పనిచేస్తున్న డాక్టర్ పి. వెంకటరావు, డాక్టర్ ఆర్. శ్రీనివాసులు తదితరులు వి.సి ని కలిసిన వారిలో ఉన్నారు. డాక్టరేట్ డిగ్రీ గ్రహీత కర్రా. హానోక్ బెంజిమన్‌ను ఏ.కే.యూ.సోషల్ వర్క్ విభాగం సహాయ ఆచార్యులు డాక్టర్ పి.వెంకట రావు, డాక్టర్ ఆర్. శ్రీనివాసులు తదితరులు అభినందించారు.

## ఓటు వజ్రాయుధం: జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఓటు హక్కును వినియోగించుకోవడం ప్రతీ ఒక్క పౌరుని బాధ్యతని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్ దినేష్ కుమార్ అన్నారు. గురువారం ఉదయం కలెక్టరేట్‌లోని స్పందన హాల్లో 'సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్ట్రోల్ పార్టిసిపేషన్'లో భాగంగా జిల్లాలోని ఇంజినీరింగ్, డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాల్స్, కో ఆర్డినేటర్స్, క్యాంపస్ అంబాసిడర్లకు ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ జ్యోతి ప్రజ్వలన గావించి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచంలోనే మన దేశ ప్రజాస్వామ్య వ్యవస్థ అతి పెద్దదన్నారు. ఇంత పెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు వజ్రాయుధమని, ప్రజలు ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా తమ ఓటు హక్కును వినియోగించుకుని ఉత్తమ నాయకత్వాన్ని ఎన్నుకోవాలన్నారు. ఓటుహక్కు వినియోగించుకోవడం ప్రతీ ఒక్కరి బాధ్యతని, ప్రతీ ఒక్కరూ తమ హక్కులతోపాటు తమ బాధ్యతలు కూడా తెలుసుకోవాలన్నారు. ఓటర్లు వారి అభిష్టంమేరకు ప్రశాంతంగా సజావుగా తమఓటుహక్కు వినియోగించుకునేలా స్వీప్ కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. విద్యార్థుల బాగస్వామ్యం స్వీప్ కార్యక్రమాల్లో ఎంతో అవసరమని వారి ద్వారా అన్ని ప్రాంతాలకు సంబంధిత సమాచారం చేరే అవకాశం వుంటుందన్నారు. స్వీప్ నోడల్ అధికారులు మెప్మా పిడి రవి, డ్రగ్స్ కంట్రోల్ ఎడి జ్యోతి, నాగేశ్వరరావు,



శిక్షణా కార్యక్రమానికి విచ్చేసిన క్యాంపస్ అంబాసిడర్లుకు ఎన్నికల సంఘం మార్గదర్శకాలను, ఓటు ప్రాధాన్యతను తెల్పడంతో పాటు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖాధికారి సుభద్ర, త్రిబుల్ ఐటి ఓఎస్డి డా. నారపరెడ్డి తదితరులు ఓటు ప్రాముఖ్యతను తెలియజేస్తూ ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎటువంటి ఒత్తిడులకు ప్రభావితం కాకుండా నిర్భయంగా ఓటు వేస్తామని శిక్షణా తరగతులకు హాజరైన క్యాంపస్ అంబాసిడర్లు, విద్యార్థులతో జిల్లా కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం వారికి ఈవిఎంలపై అవగాహన కల్పించారు.

## ఒంగోలు ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తా

### ముస్లిం జాగరణ్ మంచ్ మహిళా అధ్యక్షురాలు షేక్ హుస్సేన్ బీ



ఒంగోలు, మేజర్‌న్యూస్ : రానున్న ఎన్నికల్లో రిఫార్మ్స్ పార్టీ ఆఫ్ ఇండియా తరుపున ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎన్నికల్లో పోటీ చేయనున్నట్లు ముస్లిం జాగరణ్ మంచ్ మహిళా అధ్యక్షురాలు షేక్ హుస్సేన్‌బీ తెలిపారు. గురువారం పత్రికా ప్రకటన ద్వారా ఈ విషయాన్ని తెలియజేశారు. ఒంగోలు నియోజక వర్గంలో పేదలు ఎక్కువగా నివశించే మథర్ థెరిస్సా కాలనీ, జాషువా కాలనీ, నగర శివారు ప్రాంతాలలో తదితర కాలనీలు చాలా వున్నాయని, అటు వంటి కాలనీలలో 20 ఏళ్ళకు పైగా నిరుపేదలు నివాసం వుంటున్నప్పటి కీనీ రాజ్యాంగం ప్రజలకు కల్పించిన మౌళిక సదుపాయాలు, రోడ్లు,సైడు కాలువలు, మంచి నీటి వసతి, కరెంటు, తదితర వసతులు లేక పేదలు అనేక బాధలు పడుతున్నారని, ఇటువంటి కాలనీలలో నివశించే పేదలకు ఇంటి పట్టాతో పాటు రోడ్లు, కాలువలు, కరెంటు, మంచినీటి సౌకర్యం తదితర సమస్యలను పరిష్కరించేందుకు తాను ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని ఆమె తెలిపారు.

## 17న 'రా కదలిరా' సభను జయప్రదం చేయండి

**- నియోజకవర్గ ఇన్చార్జ్ బిఎన్ విజయ్ కుమార్**



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: బాపట్ల పార్లమెంట్ పరుచూరు నియోజకవర్గం పరిధిలోని ఇంకొల్లులో ఈనెల 17న జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రా కదలిరా అనే కార్యక్రమానికి విచ్చేయుచున్న బహిరంగ సభను జయప్రదం చేయాలని బిఎన్ కుమార్ కోరారు. స్థానిక టిడిపి కార్యాలయము నందు బుధవారం టిడిపిమండల పార్టీ అధ్యక్షులు మద్దినేని. హరిబాబు అధ్యక్షతన కార్యకర్తలతో రా కదలిరా సమాయుత్త సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో పరిశీలకులు కే.శ్రీనివాసరావు మంత్రి శ్రీనివాసరావు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి అడకా స్వాములు, బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గ కార్యదర్శి తన్నీరు శ్రీనివాసరావు, వివరం. గోవిందు, ప్రధాన కార్యదర్శి నరసింహారావు, జనసేన మండల అధ్యక్షులు ముద్రగడ ఫణీంద్ర కుమార్, మహిళ నాయకురాలు నాన్నే మాధవి, కొత్తపల్లి పద్మ, మండల నాయకులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, క్లస్టర్ ఇంచా ర్జ్‌లు, యూనిట్ ఇంచార్జ్‌లు, బూత్ ఇంచార్జ్‌లు, నాయ కులు, కార్యకర్తలు, మహిళలు అభిమానులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు శిబిరాన్ని విజయవంతం చేయాలి

**- ఎంపీటీసీ సభ్యులు బొల్లా నరసింహారావు**



పామూరు, మేజర్‌న్యూస్: కనిగిరి మాజీ ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఈనెల 18న కనిగిరి టిడిపి కార్యాలయంలో జరుగు కంటి వెలుగు ఉచిత శిబిరాన్ని విజయవంతం చేయాలని టిడిపి యువ నాయకులు లక్ష్మీ నరసాపురం ఎంపీటీసీ సభ్యులు బొల్లా నరసింహారావు పేర్కొన్నారు. పట్టణంలోని శేషమహల్ కాంప్లెక్స్ లోని టిడిపి కార్యాలయంలో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటి వెలుగు ఇచ్చేందుకు ఉగ్ర చేపడుతున్న ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రతి ఒక్కరు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా కార్యదర్శి సయ్యద్ అమీర్ బాబు, తెలుగు రైతు మండల అధ్యక్షులు మన్నం రమణయ్య, మాజీ ఎంపీటీసీ సభ్యులు యిర్రి కోటిరెడ్డి, తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షులు తడికమళ్ళ సుబ్బారావు, గోళ్ళ వీరబాబు, దేవరపు మాల్యాద్రి, షేక్. ఖాజా రంతుల్లా, మండ్లా రమణయ్య, మోబినా మౌలాలి పాల్గొన్నారు.

## టీడీపీ జిల్లా పార్లమెంట్ అధికార ప్రతినిధి యాసిన్ ఘనంగా జన్మదిన వేడుకలు



పొదిలి,మేజర్‌న్యూస్: షేక్ యాసిన్ జన్మదిన వేడుకలు ఘనంగా ఆయన నివాసం నందు కేకే కట్ చేశారు కార్యక్రమంలో జిల్లా మైనారిటీ అధ్యక్షులు షేక్ రసూల్ మండల పట్టణ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు కాలేషా, ఇంతి, రబ్బానీ,ఖాదర్,ముని శ్రీను, కరిముల్ల, కిషోర్, హరి, జమీర్, బుజిగ, షేక్ సందాని పాల్గొన్నారు.

# అక్కాచెల్లెమ్మల మోహంలో ఆనందం చూడాలా అనేది ముఖ్యమంత్రి జగన్ ఉద్దేశం





నిజాంపట్నం, మేజర్‌న్యూస్: ఇచ్చిన హామీలను క్రమం తప్పకుండా నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి దక్కిందని రాజ్యసభ సభ్యు లు మోపిదేవి వెంకటరమణ రావు, వైసిపి రేపల్లె నియోజకవర్గ సమన్వయకర్త ఈవూరి గణేష్ తెలియజేశారు.మండల కేంద్రమైన నిజాంపట్నం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో వైయస్సార్ ఆసరా నాల్గవ విడత పంపిణీ సంబరాలను అక్కా చెల్లి మలతో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో చేసిన వాగ్దానాలన్నీ నూటికి 98 శాతాన్ని అమలు పరిచారన్నారు.ఎక్కడైతే మహిళలు గౌరవించబడతారో ఆ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని భావించిన సీఎం జగన్ వారి సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేస్తున్నారన్నారు.రాష్ట్రం ఆర్థికంగా కష్టాల్లో ఉన్నప్పటికీ అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేయడంలో సీఎం జగన్ ఎక్కగా వెనుకాడ లేదన్నారు. నేనున్నానంటూ రాష్ట్ర ప్రజలకు భరోసా ఇచ్చారన్నారు. పరిపాలన వ్యవస్థను సమూలంగా మార్చు చేసి ఇంటి వద్దకే ప్రభుత్వ సేవలను తీసుకువచ్చారన్నారు. రాష్ట్రంలో అమలు అవుతున్న పథకాలు అభివృద్ధి ఇతర రాష్ట్రాలకు ఆదర్శవంతం అయ్యాయన్నారు.ఈ నేపథ్యంలో జగనన్నను మళ్ళీ సీఎంగా గెలిపించుకుం దామని వారు పిలుపునిచ్చారు.చంద్రబాబు నాయుడు దత్తపుత్రుడు పవన్ కళ్యాణ్ ఎంతమంది కలిసిన జగన్మోహన్ రెడ్డిని ఏమి చేయలేదని వారు విమర్శించారు.టిడిపి ప్రభుత్వంలో ఇన్ని పథకాలు వచ్చాయా ప్రజలు గమనించాలని వారు చెప్పారు. అనంతరం నిజాంపట్నం సచివాలయం - 3 పరిధిలో గల క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో గెలుపొంది ముఖ్యమంత్రి వైఎస్ జగన్ చేతుల మీదగా బహుమతులు తీసుకున్న సందర్భంగా ఆ క్రీడాకారు లను ఆసరా కార్యక్రమంలో ఘనంగా అభినందిం చారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ మోపిదేవి విజయ నిర్మల హరనాధ్ బాబు, ప్రసాదం వాసుదేవ ఎంపీటీసీ నాజర్ ఖాన్, మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు, సిబ్బంది, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

## క్షతగాత్రులను పరామర్శించిన అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్





నరసరావుపేట, మేజర్‌న్యూస్: సంతమాగులూరు మండలంలోని ఏల్చూరు గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీల ఆటోను ఏల్చూరు గ్రామ సమీపంలో వెనుక నుండి కారు ఢీకొన్న ఘటనలో గాయపడిన క్షతగాత్రులను నరసరా వుపేట ప్రభుత్వాసుపత్రిలో, స్థానిక జిబిఆర్ ఆస్పత్రి అలాగే వరబాబు ఆసుపత్రులలో అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ పరామర్శించారు. ఈ సందర్భంగా బాధితులు ప్రభుత్వ ఆసుపత్రిలో గురువారం సాయంత్రం ఆసుపత్రికి వస్తే కేవలం నొప్పులకు 2 మాత్రలు ఇవ్వడం జరిగిందని ఎమ్మెల్యే ముందు ఆవేదన వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వైద్యుడిని పిలిచి మాట్లాడుతూ ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులు 12 గంటలు గడిచినా వైద్యులు రాకపోవడం, కనీసం ప్రథమ చికిత్స కూడా చేయకుండా ఒంటిపై చిన్న చిన్న గాయాలు, రక్తపు మరకలు అలానే ఉం డటం, నొప్పులకు రెండు మాత్రలు ఇవ్వడం దారుణమని అన్నారు. క్షతగాత్రులకు సత్వరమే చికిత్స ప్రారంభించాలని, అవసరమైతే ప్రైవేట్ ఆసుపత్రులకు తరలించి మెరుగైన చికిత్స అందించాలని వైద్యులకు సూచించారు. వైకాపాలన వేదనలో వైద్యం పేదల ప్రాణాలు సంకటంగా మారాయి అని అన్నారు. కేవలం ప్రచారం తప్ప పనితనం లేకుండా పోయిందని ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏల్చూరు గ్రామ తెలుగుదేశం పార్టీ నేతలు పాల్గొన్నారు.

## పాపిరెడ్డిపల్లెలో వైసీపీ నుంచి టీడీపీలో చేరిన 35 కుటుంబాలు



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని పాపిరెడ్డిపల్లి గ్రామంలో మండల నాయకులు సాని కొమ్ము తిరుపతిరెడ్డి చీకటి వెంకటసుబ్బయ్య పెంచికల రామకృష్ణ ఆధ్వర్యంలో వైసీపీ నుంచి టీడీపీ గూటికి చేరిన 35 కుటుంబాలు కనిగిరిలోని అమరావతి గ్రౌండ్లో మాజీ ఎమ్మెల్యే కనిగిరి తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో నాపై అభిమానంతో తెలుగుదేశం పార్టీ అభివృద్ధి చేస్తుందని నమ్మకంతో వేలాదిమంది టిడిపి పార్టీలోకి రావడం జరుగుతుందని వచ్చిన ప్రతి ఒక్కరికి అభినందనీ యమని అన్నారు. రాబోవు రోజుల్లో మరెన్నో వలసలు వచ్చే అవకాశం ఉందని గ్రామాల్లో ప్రతి ఒక్కరు వలసల పట్ల దృష్టి పెట్టి ప్రతి ఒక్కరిని పార్టీలో చేర్చుకునే విధంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని అన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అరాచకాలను ప్రతి ఒక్కరికి తెలిసే విధంగా కార్యకర్తలు కృషి చేయాలని రాబోయే రోజుల్లో మన మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడుని మరోసారి ముఖ్య మంత్రిని చేసి మన అమరావతిని మన రాష్ట్రాన్ని కాపాడు కోవడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కటావారిపాలెంలో పొగాకు బ్యారన్ దగ్ధం

కొండపి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కొండపి పంచాయతీలోని కట్టవారిపాలెంలో గురువారం పొగాకు బ్యారన్ ప్రమాదవశాతు దగ్ధమైంది. కొండపి ఇంచార్జి అగ్నిమాపకాధికారి కుమార్ తెలిపిన వివరాల మేరకు. గ్రామానికి చెందిన కట్టా సుబ్బారావు చెందిన బ్యారన్ క్యూరింగ్‌లో వున్న సమయంలో దట్టంగా పొగలు వచ్చాయి. గమనించిన స్థానికులు కొండపి అగ్నిమాపక కేంద్రానికి సమాచారం ఇచ్చారు. సమాచారం అందుకున్న ఇంచార్జి అగ్నిమాపకాధికారి సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తెచ్చారు. ఈ ప్రమాదంలో సుమారు రూ.3.5 లక్షలు ఆస్థి నష్టం జరిగిన్నట్లు భాదితుడు సుబ్బారావు వాపోయారు.

## గుండెపోటుతో మృతి చెందిన వ్యక్తి కుటుంబానికి ఆర్థిక సాయం



మార్కా పురం రూరల్, మేజర్‌న్యూస్: మార్కాపురం మండలం రాయవరం గ్రామం లో కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న ఓర్సు నరసింహులు 35 సంవత్సరాలు గుండెపోటుతో మృతి చెందడంతో దిక్కుతోచని స్థితిలో ఉన్న బాధిత కుటుంబ పరిస్థితి తెలుసుకొని బాధితుని కుటుంబానికి నేనున్నానని భరోసా ఇస్తూ మానవత దృక్పథంతో వెంటనే స్పందించి రూ.10 వేలు ఆర్థిక సహాయం అందించిన మార్కాపురం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు.

## విద్యుత్ స్తంభాలపై వైరు మార్పు



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని అయినముక్కుల ఎస్సీ మాల పాలెంలో పురాతన విద్యుత్తు లైన్‌ను గురువారం తొలగించి దాని స్థానంలో కొత్త వైరును బిగించడం జరిగింది. దీంతో కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గత కొంతకాలంగా కాలనీవాసులు నియోజకవర్గ ఇన్చార్జి తాడిపత్రి చంద్రశేఖర్‌ను కలసి సమస్య గురించి చెప్పి నూతన వైర్లు బిగించాలని కోరాగా అయినముక్కల గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి నాయకులు మాజీ మండల ఉపాధ్యక్షులు యక్కంటి వెంకటేశ్వర్ రెడ్డి, ఎర్రగొండపాలెం ఇంచార్జ్ చంద్రశేఖర్ సూచనల మేరకు 70 వేల రూపాయలు సొంత నిధులతో నూతన వైరు వేయించడం జరిగిందని మాజీ ఉపాధ్యక్షులు యక్కంటి వెంకటేశ్వర రెడ్డి తెలిపారు.

## ముత్తుములను కలిసిన వెంకటేశ్వర్లు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీడీపి ఇంచార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డిని కంభం పట్టణానికి చెందిన ఆర్యవైశ్య నాయకులు వైసీపీ జిల్లా వాణిజ్య విభాగం కార్యదర్శి గర్రె వెంకటేశ్వర్లు మర్యాదపూర్వకంగా కలిసి పూల మాల శాలువా వేసి ఘణంగా సన్మానించి తన మద్దతు తెలియచేశారు. రాబోయే ఎన్నికల్లో తాను గిద్దలూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి అశోక్ రెడ్డి గెలుపు కోసం కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు టీడీపి పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి కేతం శ్రీను పాల్గొన్నారు.

# నేడు పూరిమెట్లలో జయహో బిసి సదస్సు

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలోని పూరిమెట్ల గ్రామంలో శుక్రవారం జయహో బిసి సదస్సు జరుగుతుంది అని మండల టిడిపి అధ్యక్షులు కూరపాటి శ్రీను తెలిపారు. సాయంత్రం 5గంటలకు సమావేశం జరుగుతుంది అని, ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నూకసాని బాలాజీ, మాజీ ఎమెల్యే నారపుశెట్టి పాపారావు పాల్గొంటారని తెలిపారు. మండలంలోని సర్పంచ్‌లు, యంపిటిసిలు, మాజీ ప్రజా ప్రతినిధులు, బిసి సంఘాల నాయకులు, టిడిపి అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని కోరారు.

# నూతన భవనాలను ప్రారంభించిన ఎమ్మెల్యే మహీధర్ రెడ్డి

ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని చాగొల్లు గ్రామంలో 97.6 లక్షల వ్యయంతో 3 నూతన భవనాలను, మంచినీటి సరఫరా ట్యాంక్‌ను కందుకూరు నియోజక వర్గం శాసన సభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి గురువారం ప్రారంభించారు. 25 లక్షల వ్యయంతో సచివాలయం, 21.80 లక్షలతో రైతు భరోసా కేంద్రం, 20.80 లక్షల వ్యయంతో విలేజ్ హెల్త్ క్లినిక్, 30 లక్షల వ్యయంతో రక్షిత మంచినీటి సరఫరా ట్యాంక్‌ను



ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లేళ్లపల్లి లతా చంద్రశేఖర్, వైసిపి నాయకులు లేళ్లపల్లి చంద్రశేఖర్, కడియాల సుబ్బారావు, శ్రీనివాసులు, మండల కన్వీనర్ పోతురాజు, తహశీల్దార్ కె.రవిబాబు, ఎంపీడీఓ ఎన్.విజయమ్మ, ఈ.ఓ.ఆర్డీ ఎల్.చెంచమ్మ, ఆర్.డబ్ల్యు.ఎస్ అసిస్టెంట్ ఇంజనీర్ షేక్ నాయబ్ రసూల్, పంచాయతీ రాజ్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సి.హెచ్ కోటేశ్వరరావు, కార్యదర్శి భాస్కర్, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# కరణంను కల్సిన వేటపాలెం నాయకులు

చీరాల రూరల్, మేజర్ న్యూస్: శాసన సభ్యుడు కరణం బలరాం కృష్ణమూర్తి మరియు నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కరణం వెంకటేష్‌బాబులను వేటపాలెం గ్రామ యువ నాయకులు కలుసుకున్నారు. స్థానిక రామకృష్ణాపురంలోని క్యాంపు కార్యాలయంలో గురువారం వేటపాలెం యువ నాయకులు కరణం బలరాం ను, కరణం వెంకటేష్‌బాబును మర్యాద పూర్వకంగా కలుసుకుని వారి రువురికి గజ మాల అలంక రించారు. ఈ సందర్భంగా వేటపాలెం యువ నాయకులు మాట్లాడుతూ నియోజకవర్గంలో కరణం బలరాం, కరణం



వెంకటేష్‌బాబు చేస్తున్న అభివృద్ధి కార్య క్రమాల పట్ల ఆకర్షితులమై మద్దతు తెలుపుకుంటున్నామని అన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ ఇంచార్జి కరణం వెంకటేష్‌బాబును భారీ మేజార్టీతో గెలిపించే విధంగా మా వంతు పూర్తి కృషి చేస్తామని అన్నారు. కరణం వారికి మద్దతు తెలిపిన వారిలో నలమల్ల దావీదు, వేర్పుల రవి, మార్పు గోపి, భీమవరపు అలెక్స్, మార్పు ఇనయ్య, జంగా మరియదాసు, పిల్లి రాజేష్, ఆశోధి జస్సీకుమార్, భాస్కర్‌రావు, కొమరబత్తిన భాను, డేవిడ్, సుబ్బారావు, పేరెడ్డి, ఎచ్చెర్ల ఏసోబు, నూనె యోహన్, మార్పు వెంకటేశ్వర్లు, గుమ్మడి ఆనందరాజ్, మార్పు సురేష్, కత్తి రంజిత్, సచ్చాల చిన్నారి తదితర వేటపాలెం మండల యువ నాయకులు ఉన్నారు.

# ఏలూరిని కల్సిన చంద్రమౌళి

ఇంకొల్లు /చీరాల, మేజర్‌న్యూస్: పర్చూరు శాసన సభ్యుడు అయిన బాపట్ల పార్లమెంట టిడిపి అధ్యక్షుడు ఏలూరి సాంబశివరావును మాజి జడ్‌పీటీసీ గుద్ధంటి చంద్రమౌళి కలుసుకున్నాడు. ఇంకొల్లులో ఈ నెల 17వ తేది తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు నిర్వహించనున్నట్లు రా కదలిరా సభ స్థలిని పరిశీలించేందుకు విచ్చేసిన ఏలూరి, అద్ధంకి శాసన సభ్యుడు



గొట్టిపాటి రవికుమార్‌లను గురువారం గుద్ధంటి చంద్రమౌళి కలుసుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా గుద్ధంటి చంద్రమౌళి మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో చీరాల నియోజకవర్గ టిడిపి అభ్యర్థిగా తనకు అవకాశం కల్పించాలని అడిగేందుకు ఏలూరిని కలిసి నట్లు గుద్ధంటి చంద్రమౌళి తెలిపారు. ఈ కార్యక్రమంలో గుర్రం వెంకటే శ్వర్లు, ఎర్రకుల ప్రసాదు, సయ్యద్ ముతహార్, సేలం దేవరాజు, పొట్టేటి పాండు సాంబార్, నరసింహా, గుర్రం తిరుమలేశ్వరరావు తదితర చీరాల టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# బొడ్రాయి ఏర్పాటు హర్షణీయం

## - మంత్రి మేరుగ నాగార్జున

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని సంతనూతలపాడు గ్రామంలో బొడ్రాయి ఏర్పాటు హర్షనీయమని గ్రామానికి ఎంతో మేలు చేకూరుతుందని రాష్ట్ర మంత్రి సంతనూతలపాడు నియోజకవర్గ ఇన్చార్జ్ మెరుగ నాగార్జున అన్నారు. సంతనూతలపాడు గ్రామంలో బుధవారం బొడ్డు రాయి ద్వజస్తంభం ఏర్పాటు చేసిన సందర్భంగా దుంపా చెంచిరెడ్డి యూత్ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి ఏర్పాటుచేసిన విద్యుత్తు ప్రభలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి నాగార్జున మాట్లాడుతూ పార్టీల కతీతంగా అన్ని వర్గాల ప్రజలకు ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి సంక్షేమ పథకాలు అందించారన్నారు. ఒక్క రూపాయి అవినీతికి తావు లేకుండా నేరుగా మహిళల ఖాతాల్లోకి నగదును జమ చేసిన ఖ్యాతి జగన్మోహన్ రెడ్డిదే నన్నారు. సంక్షేమ పథకాల వల్ల మహిళల జీవన ప్రమాణాలలో గణనీయమైన మార్పు వచ్చిందని ఆయన పేర్కొన్నారు .గత ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించారని ఆయన విమర్శించారు. రాబోయే ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా చేయాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. వైసిపి మండల అధ్యక్షుడు దుంపా చెంచిరెడ్డి మాట్లాడుతూ గ్రామంలో బొడ్డు రాయి ధ్వజస్తంభ ఏర్పాటుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. విద్యుత్ ప్రభ ఏర్పాటుకు కృషి చేసిన మిత్ర బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన భరత నాట్యం జానపద నృత్యాలు అలరించాయి.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి దర్శి నాగమణి ఎంపీపీ బీ.విజయ, జడ్పిటిసి దుంపా రమణమ్మ



వైస్ ఎంపీపీ టీ రాగమ్మ సొసైటీ చైర్‌పర్సన్ దుంపా యలమందారెడ్డి, చీమకుర్తి సొసైటీ చైర్ పర్సన్ ఓబుల్ రెడ్డి, ఎంపీటీసీ బాపట్ల సుబ్బారావు, వైసీపి నాయకులు తనీరు మోహనరావు, దుంపా చెంచిరెడ్డి, యూత్ ఫోర్సు ప్రతినిధులు కుంచాల నాగాంజనేయులు, నల్లగట్ల రామాంజనేయులు, కొత్తపల్లి వెంకటసుబ్బయ్య, వల్లెపు శ్రీను, కుంచాల లక్ష్మణ, బాలు, కరుకు సుబ్బారావు, ముద్రగడ బాబు, బాపట్ల వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డుకు కరణం వెంకటేష్ శంఖుస్థాపన

చీరాల రూరల్, మేజర్ న్యూస్: నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కరణం వెంకటేష్‌బాబు సీసీ రోడ్డు నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. మండలంలోని దేవాంగపురి పంచాయితీ పరిధిలో ఉన్న ఆయోద్యనగర్ వాటర్ ట్యాంకర్ వద్ద గురువారం నూతనంగా వేయబోయే సీసీ రోడ్డుకు కరణం వెంకటేష్‌బాబు శంఖు స్థాపన చేశారు. ఈ సందర్భంగా కరణం వెంకటేష్‌బాబు



మాట్లాడుతూ రూ.7లక్షలు సీసీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశాది అంకాలరెడ్డి, పృధ్వి ధనుంజయ్, నాసిక హనుమంతరావు, చల్లా భోగేశ్వరరావు, కర్ణ హనుమంతరావు, షేక్ రబ్బాని, గుంటి బాటసుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు. 15సిఆర్ఎల్3-అవార్డుకు ఎంపికైన విద్యార్థినీని అభినందిస్తున్న దృశ్యం

# నీళ్ల ట్యాంకర్ ఢీ కొట్టిన టిప్పర్

దర్శి, మేజర్‌న్యూస్: పట్టణంలో నీళ్ల ట్యాంకర్‌ను మట్టితో వస్తున్న టిప్పర్ ఢీకొట్టిన సంఘటన గురువారం చోటు చేసుకుంది. శివరాజ్ నగర్ నుండి నీళ్ల ట్యాంకర్ ట్రాక్టర్‌ను వెనుక నుండి టిప్పర్ ఢీ కొట్టి పక్కన గల చెట్టు ను డికొట్టింది. అతి వేగమే ప్రమాదానికి కారణం అని స్థానికులు అంటున్నారు. స్థానికులు 108కి సమాచారం ఇచ్చారు.



లారీ క్యాబిన్‌లో డ్రైవర్ సత్యనారాయణ ఇరుక్కుపోవడంతో 108సిబ్బంది పైలట్ నరేష్, ఈయంటి బాబు కృష్ణ బయటకు తీసి హాస్పిటల్‌కు తరలించారు. ఈ ప్రమాదంలో ట్రాక్టర్ నుజ్జు నుజ్జు అయ్యింది. పెను ప్రమాదం తప్పిందని ప్రజలు అంటున్నారు.

# ఇన్స్పైర్ అవార్డుకు పేరాల హైస్కూల్ విద్యార్ధిని

చీరాల, మేజర్ న్యూస్: 2023-24 సంవత్సరానికి గాను ఇన్స్పైర్ అవార్డుకు మా హైస్కూల్ విద్యార్థిని ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు బి సాల్మన్ రాజు తెలిపారు. స్థానిక పేరాల ఆంధ్రరత్న పురపాలక ఉన్నత పాఠశాలలో గురువారం అవార్డుకు ఎంపికైన విద్యార్థిని శవనం మోహన సూర్య అంజనికి అభినంద సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం సాల్మన్ రాజు మాట్లాడుతూ ఇన్స్పైర్-మనక్ అవార్డుకు ఆన్లైన్ ధరఖాస్తు కోగా అంజని ప్రదర్శించిన ఏటీఎం తెఫ్ట్ అలారం అనే ప్రాజెక్టు ద్వారా అవార్డుకు ఎంపికైనట్లు తెలిపారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థిని అంజని కి రూ. 10వేలు నగదు పారితోషికం ప్రకటించారని, అవార్డుకు ఎంపికైన అంజనీని, గైడ్ టీచర్స్ అయిన యన్నం యలమందేశ్వరరావు, పవని భానుచంద్రమూర్తి మాస్టారులను హెచ్ ఎం సాల్మన్ రాజు అభినందించారు. ఈ కార్యక్రమంలో కె రాజేంద్రప్రసాద్, వై గాంధీ, జి బాలశంకర్‌రావు తదితరులు పాల్గొని విద్యార్థినీని అభినందించారు.

# భూ హక్కుల చట్టాన్ని రద్దు చేయాలి

చీరాల, మేజర్ న్యూస్: ప్రజా వ్యతిరేఖ చట్టమైన భూ హక్కుల చట్టం-2022 ప్రభుత్వం తక్షణమే రద్దు చేయాలని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి ఎంఎం కొండయ్య అన్నారు. స్థానిక కోర్టు ప్రాంగణం వద్ద గురువారం కూడా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు రిలే నిరాహార ధీక్షను కొనసాగిస్తుండగా ఎంఎం కొండయ్య హాజరై న్యాయ



వాదులకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఎంఎం కొండయ్య మాట్లాడుతూ వైసీపీ పాలన అంతా ప్రజా వ్యతిరేఖ విధానాలతో కూడి ఉందని, రానున్న ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు వైసీపీకి తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో యువనేత యం గౌరీ అమర్నాధ్ తదితరులున్నారు.

# పలు కార్యక్రమాల్లో గరికపాటి

దర్శి, మేజర్‌న్యూస్: నియోజకవర్గంలోని పలు కార్యక్రమాలకు దర్శి జనసేన నాయకులు గరికపాటి వెంకట్ హాజరు అయ్యారు. జనంలోకి జనసేన తెలుగుదేశం, మన దర్శి మన గరికపాటి కార్యక్రమంను ఏర్పాటు చేశారు. జముకులదిన్నె గ్రామానికి చెందిన చేరెడ్డి వెంకట రామయ్య, శేషమ్మల కుమారుడు శ్రీనివాస రావు వివాహ కార్యక్రమానికి హాజరై నూతన వదు వరులను అశ్వరాధించారు. అదేవిధంగా ముండ్లమూరు మండలంలోని ఉమామహేశ్వర పురం గ్రామానికి చెందిన జాగార్లమూడి బంగారు బాబు, శివ పార్వతిల కుమారుడు వెంకట శ్రీకాంత్, ప్రసన్న కుమారిల వివాహ మహోత్సవానికి హాజరై నూతన దంపతులను





ఆశీర్వదించారు. ఆయన వెంట ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.

# వరమ్మకి మంత్రి సురేష్ ఘన నివాళి

టంగుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక అరుంధతి నగర్‌కు చెందిన ఆదాయ పనులు శాఖ సహాయ కమిషనర్ కురుగుంట్ల సెల్వన్ రాజ్ తల్లి వరమ్మ భౌతిక కాయానికి రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆది మూలపు సురేష్ నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి సురేష్ సెల్వన్ రాజు కుటుంబ



సభ్యులను ఓదార్చి ధైర్యపరిచారు. కొండపి వైకాపా మాజీ సమన్వయకర్త డాక్టర్ మాదాసి వెంకయ్య, అంబేద్కర్ నగర్‌కు చెందిన ఆదాయ పన్నుల శాఖ సహాయ కమిషనర్ బొడ్డు వెంకటేశ్వరరావు, వైకాపా నాయకులు బొట్ల రామారావు, బొడ్డపాటి అరుణ, పలువురు నాయకులు వరమ్మ భౌతికాయానికి నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

## వెంకటమ్మ కుటుంబాన్ని పరామర్శించిన చిలకల

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండలం జిల్లెల పాడు గ్రామంలో అనారోగ్య కారణంగా చనిపోయిన పెనుమాల వెంకటమ్మ వారి కుటుంబాన్ని పరామర్శించిన టిడిపి నాయకులు చిలకల వెంకటేశ్వర్ రెడ్డి



పరామర్శించారు. ఈ సందర్భంగా కసుమూరు మౌలాలి పంతగానినారాయణ ఇతర టిడిపి నాయకులు వారి కుటుంబానికి సంతాపం వ్యక్తం చేశారు.

# గ్రామీణ భారత్‌బంద్‌ను జయప్రదం చేయాలి

అద్దంకి, మేజర్ న్యూస్: ఈనెల 16వ తేదీ శుక్రవారం జరిగే గ్రామీణ భారత్ బంద్ ను జయప్రదం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి తంగిరాల వెంకటేశ్వర్లు అన్నారు. పట్టణంలోని అభ్యుదయ నగర్ లో గల సుందరయ్య భవన్ వద్ద గురువారం ఉదయం విలేకరుల సమావేశం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వ్యవసాయ రంగంలో తీసుకువచ్చిన మూడు నల్ల చట్టాలను రద్దు చేయాలని, పంటలకు కనీసం మద్దతు ధర కల్పించాలని, స్వామినాథన్ కమిషన్ ప్రతిపాదనలు అమలు చేయాలని కోరుతూ 16 నెలల పాటు రైతులు ఢిల్లీలో సాగించిన సుదీర్ఘ పోరాటంలో 750 మంది పైబడి రైతులు మృతి చెందారని అన్నారు. రైతు ఉద్యమానికి ప్రధాని నరేంద్ర మోడీ వ్యవసాయ రంగంలో తీసుకువచ్చిన మూడు చట్టాలను రద్దు చేస్తున్నట్లు, రైతుల న్యాయమైన డిమాండ్లను పరిష్కారం కోసం ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చి రైతులకు క్షమాపణ కూడా చెప్పారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. హామీలు ఇచ్చి సంవత్సరాలు గడుస్తున్నా ఇంతవరకు పరిష్కారం చేయని కారణంగా రైతులు తిరిగి మూడు రోజులుగా ఢిల్లీలో ఉద్యమిస్తున్నారని, సమస్యలు పరిష్కరించాల్సిన మోడీ ప్రభుత్వం తిరిగి ఉద్యమాన్ని అణచివేయాలనే దుర్బుద్ధితో పోలీసు సైన్యంతో ఉక్కు పాదం మోపే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. అఖిలపక్ష రైతు సంఘాలు, కార్మిక సంఘాలు ఉమ్మడిగా శుక్రవారం తలపెట్టిన గ్రామీణ భారత్ బందుకు సిపిఎం, సిపిఐ పార్టీల తరఫున పూర్తి మద్దతు తెలియజేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు కార్మికులు ప్రత్యక్షంగా పాల్గొని గ్రామీణ భారత్ బంద్ ను జయప్రదం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కార్యదర్శి కే ఎల్ డి ప్రసాద్, విజయ్ కుమార్, తదితరులున్నారు.

## దేశభక్తి గీతాల పోటీలో చందలూరు విద్యార్థులకు మొదటి బహుమతి



దర్శి, మేజర్‌న్యూస్: దేశభక్తి గీతాల పాటలు పోటీలలో మండలంలోని చందలూరు విద్యార్థులు మొదటి బహుమతిని కైవసం చేసుకున్నారు. ఒంగోలులో జిల్లా స్థాయిలో బాలోత్సవ్ కార్యక్రమంలో భాగంగా పోటీలు నిర్వహించారు. జూనియర్ విభాగంలో మొదటి బహుమతిని వసం చేసుకున్నారు. విద్యార్థులను పాఠశాల పీడీ సోము అంజిరెడ్డి, హెచ్‌యం గంధం గురు ప్రసాద్, ఉపాధ్యాయ, ఉపాధ్యాయినీలు అభినందించారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఎమ్మెల్యే బలరాం తనిఖీ

వేటపాలెం, మేజర్‌న్యూస్: మండల తహసీల్దార్ కార్యాలయం పరిధిలో గల బండ్ల ఆదెమ్మ మెమోరియల్ ప్రాథమిక వైద్యశాల తరసు వస్తున్న ఫిర్యాదుల, అంతర్గత వివాదాల సమస్యలు నియోజకవర్గం ఎమ్మెల్యే కరణం బలరాం దృష్టికి వచ్చిన దరిమిలా గురువారం వైద్యాశాలకు ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్బంగా వైద్య సిబ్బంది హాజరు, వచ్చిన రోగుల



సంఖ్య, మందుల నిల్వలు పరిశీలించారు. సక్రమంగా వైద్య పరీక్షలు జరుగుతున్నాయా, తగు మందులు ఇస్తున్నారా అని వచ్చిన పేషంట్లతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. చివరిగా డాక్టర్ బాలరాజుతో హాస్పిటల్ అవసరాలు అడిగి తెలుసుకుని, ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలని సూచిస్తూ, ఇక్కడి ప్రజలు కొంతమంది కడు పేదలని ప్రయివేటు హాస్పిటల్‌లో చూపించుకునే ఆర్థిక స్తోమత వారికీ ఉండదని, మెరుగైన వైద్యం మీరు అందించడం అవసరమని సూచించారు.

## సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలి

గిద్దలూరు, మేజర్‌న్యూస్: రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకొని సమస్యలు తలెతకుండా చూసుకోవాలని ఎంపీపీ స్వప్నకుమారి అన్నారు. గురువారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశం లో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్బంగా మండలం లోని పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు అడిగిన ప్రశ్నలకు అధికారులు సమాధానం చెప్పారు. రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకొని, మంచినీటి ఎదడి రాకుండా చూసు కోవాలని, గ్రామాల్లో విద్యుత్ సమస్యలపై అధి కారులు దృష్టి సారించాలని



ప్రజాప్రతినిధులు కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి ఒక్క లబ్ధిదారుడికి అందుతున్నాయని జడ్పీటీసీ సభ్యురాలు మారెడ్డి అరుణకుమారి అన్నారు. అధికారులు విధి నిర్వహణలో ప్రతి ఒక పేదవాడికి న్యాయం చేయాలని కోరారు. విద్య, వైద్యం, సంక్షేమానికి ముఖ్యమంత్రి వైస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని అన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ నాగమణి, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఆర్టీఐ రక్షక్ అధ్యక్షురాలుగా పద్మిని

చీరాల, మేజర్ న్యూస్: నియోజకవర్గ ఆర్టిఐ రక్షక్ అధ్యక్షురాలుగా కారంపూడి పద్మిని నియమితులయ్యారు. స్థానిక సబ్ డివిజన్ కార్యాలయంలో గురువారం కారంపూడి పద్మిని డీఎస్పీ ప్రసాద్‌రావు చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా డీఎస్పీ ప్రసాద్‌రావు పద్మినికి నియామక పత్రం అందజేసి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ జిల్లా అధ్యక్షులు మరియు సమాచార హక్కు చట్టం నియోజకవర్గ ఇంచార్జి తులసి చంద్రశేఖర్, నల్లా శివ సాయి, నారాయణవనం రవి తదితరులు పాల్గొన్నారు.



## సచివాలయం లైన్‌మెన్ మృతి

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: పోలవరం గ్రామ సచివాలయంలో ట్రాన్స్ కోఎనర్జి అసిస్టెంట్ కొండ్రు వీరంజనేయులు (30)మృతి చెందారు. స్వగ్రామమైన ముండ్లమూరులోని తమ ఇంటిలో భోజనం చేసిన తర్వాత తలనొప్పిగా ఉంది అనటంతో ఆర్.యం.పి వద్దకు తీసు కెళ్లారు. మెరుగుయైనా వైద్యం కోసం ఒంగోలు తీసుకు వెళ్లారు. అక్కడ నుండి మెరుగుయైనా వైద్యం కోసం గుంటూరు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడికి భార్య విజయ లక్ష్మి కుమారుడు, కుమార్తె కలరు. ఇటీవల మృతుడు తండ్రి చిన్న తిరుపాల్‌కి రెండు కాళ్ళు గిలక లు వాటికి తొలగించారు. ప్రస్తుతం ఆయన మంచంలోనే ఉన్నారు. అంది వచ్చిన కొడుకుకి మృతి చెండటంతో తమకు దిక్కు ఎవరు అని ఏడస్తుడటం పలువురిని కంట తడ పెట్టించినది. మృత దేహాని దర్శి ఎడీ ఈ.పిచ్చయ్య, విద్యుత్ శాఖకు చెందిన పలువురు సందర్శించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## మహమ్మద్ బుడేకీ వైసిపి నేతలు ఘన నివాళి

మార్టూరు, మేజర్‌న్యూస్: ఇటీవల అనారోగ్యం మృతి చెందిన షేక్ మహమ్మద్ బుడే సంస్కార సభకు హాజరైన మండల వైకాపా నేతలు ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా వక్ఫ్ బోర్డ్ సెక్రెటరీ గడ్డం మస్తాన్ వలి,ఆయన కుమారుడు రషీద్, మస్తాన్ వలి, కరిముల్ల, రఫీ, జానీ బాషా, డాన్ మస్తాన్, వైఎస్సార్సీపీకి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## నేడు గ్రామీణ బంద్

దర్శి, మేజర్‌న్యూస్: ఈనెల 16న జరిగే దేశవ్యాప్త కార్మికుల సమ్మె-గ్రామీణ బందును జయప్రదం చేయాలని టి.రంగారావు పిలుపునిచ్చారు. విలేఖరుల సమావేశంలో మాట్లాడుతు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అధికారానికి వచ్చి పది సంవత్సరాలు పూర్తయింది. ఈ పది సంవత్సరాల కాలంలో బిజెపి కార్పొరేట్లకు, బడా పెట్టుబడిదారులకు మేలు చేసింది తప్ప సామాన్య ప్రజానీకానికి ఒరిగింది ఏమీ లేదని వారు విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలు, సహజ వనరులను కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ల పరం చేస్తుందని వారు దుయ్యబట్టారు. నిత్యవసర ధరలు నియంత్రిస్తామని వాగ్దానం చేసిన బిజెపి ప్రభుత్వం కనీవిని ఎరుగని రీతిలో 30 నుండి 65 శాతానికి రేట్లు పెరిగాయని సామాన్యుడి నడ్డి విరుస్తూ పెను భారం మోపిందన్నారు. అందుకే 16వ తేదీ జరిగే కార్మికుల సమ్మె గ్రామీణ బంద్ కార్మికులు, కర్షకులు, రైతులు వ్యవసాయ కూలీలు ప్రజలు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.



## వైసిపిలో చేరిన వెంపరాలకు చెందిన 50 కుటుంబాలు

అద్దంకి, మేజర్ న్యూస్: మండలంలోని వెంపరాల గ్రామానికి చెందిన 50 కుటుంబాలు తెలుగుదేశం పార్టీని వీడి వైఎస్ఆర్సిపిలో చేరారు. సింగరకొండ రహదారిలో గల పార్టీ కార్యాలయం నందు గురువారం ఉదయం నియోజకవర్గ ఇన్చార్జి పానెం హనిమి రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. తమ మద్దతు ప్రకటించి కండువాలు కప్పుకున్నారు. రాష్ట్రంలో వైకాపా అధికారం చేపట్టిన నాటి నుంచి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధికి ఆకర్షితులమై పార్టీలో చేరుతున్నామని వారు ప్రకటించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో అందరూ కలిసికట్టుగా పనిచేసి సంక్షేమ సారథి అయిన జగన్ మోహన్ రెడ్డిని మరలా ముఖ్యమంత్రిని చేయాలని, అద్దంకిలో వైసీపీ జెండా ఎగరవేసేందుకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మండల నాయకులు, కార్యకర్తలు, అనుబంధ విభాగాల నేతలు, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డిని కలసిన కృష్ణరెడ్డి

దర్శి, మేజర్‌న్యూస్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రకాశం జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కె.వెంకట కృష్ణరెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. దర్శి నియోజక వర్గంలో పార్టీ అభివృద్ధి చేపట్టిన కార్యక్రమాలు గురుంచి తెలియచేశానని కృష్ణ రెడ్డి తెలిపారు. యువత కష్టపడి పనిచేసి ఆంధ్రలో పార్టీ పూర్వ వైభవం తీసుకువచ్చేలా కృషి చేయాలని భుజం తట్టరాని తెలిపారు. అనంతరం సియంను ఘనంగా సన్మానించారు.



## జగనన్నను మరలా సీఎంను చేసుకుందాం

### - నాగార్జున రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించి జగనన్నకు బహుమతిగా ఇద్దాం

గిద్దలూరు, మేజర్‌న్యూస్: జగనన్న మాట కోసం నాగార్జున రెడ్డి గిద్దలూరుకు సిద్ధం పశ్చిమ ప్రకాశంలో ప్రేమగా పిలిచే పెద్దాయన కెపి కొండారెడ్డి కుమారుడే నాగార్జున రెడ్డి అన్నా అని పిలిచిందే తడవుగా పేద ప్రజల కష్టాలను తన కష్టంగా భావించి ఐదేళ్లపాటు మార్కాపురం నియోజకవర్గంలో ప్రతి ఇంటి తలుపు తట్టి నేనున్నానంటూ ధైర్యం చెప్పి కష్టాల్లో



తోడుండి నేడే మన ప్రియతమ ముఖ్యమంత్రి జగనన్న ఆదేశాల మేరకు జగనన్న సైనికునిగా గిద్దలూరుకు వస్తున్న నాగార్జున్ రెడ్డి పెద్దాయన కెపి కొండారెడ్డి వారసునిగా పేద ప్రజల కష్టాలు తెలిసిన వ్యక్తిగా పగలు రాత్రి తేడా లేకుండా ఏ కష్టం వచ్చినా నేనున్నానంటూ భరోసా ఇచ్చే మన ప్రియతమ ఎమ్మెల్యే కుందూరు నాగార్జున రెడ్డి.. లేనిపోని అపనిందలు వేస్తున్న చిరునవ్వుతోనే సమాధానం చెప్పే అజాతశత్రువు మన నాగార్జున అన్న.. త్వరలో గిద్దలూరు కొచ్చి మీ ఇంటి తలుపు తడుతున్న నాగార్జున రెడ్డిని అందరము ఆశీర్వదించి గెలిపించి జగనన్నకు గిఫ్టుగా ఇద్దాం ముఖ్యమంత్రిగా మరోసారి జగనన్నను సీఎంగా చేసుకుందామన్నారు.

## దానియేలుకు కరణం వెంకటేష్ నివాళి

చీరాల రూరల్, మేజర్ న్యూస్: నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కరణం వెంకటేష్‌బాబు పండ్లూరి దానియేలుకు ఘన నివాళి అర్పించారు. స్థానిక విఠల్ నగర్‌కు చెందిన పండ్లూరి దానియేలు ఇటీవల మరణించగా గురువారం దశదిన కర్మను నిర్వహించగా కరణం వెంకటేష్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా కరణం వెంకటేష్‌బాబు



దానియేలు చిత్రపటానికి పూల మాల వేసి, పుష్పాంజలి ఘటించి ఘన నివాళి అర్పించారు. అనంతరం దానియేలు కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో బొడ్డు సుబ్బారావు, డొక్కా ప్రవీణ్, డొక్కా బబ్లూ, బండికళ్ళ నరేష్, డొక్కా కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్యతం పై ప్రత్యేక దృష్టి: కమిషనర్

పొదిలి, మేజర్‌న్యూస్ : నగర పంచాయతీలో పారిశుధ్యం పై నగర్ పంచాయతీ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి ప్రత్యేక దృష్టి సాధించారు గురువారం ఆయన పట్నంలోని అన్ని వార్డుల్లో జరుగుతున్న శానిటేషన్ పనులను ఆయన దగ్గరుండి పరిశీలించారు ఆ ఆ వార్డుల్లో నీటి సరఫరా చేసే పైపులైను పరిశీలించారు నగర పంచాయతీ పరిధిలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులు ఆదేశించారు కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ మారుతీ రావు శానిటరీ మేస్త్రి సుబ్బారావు కళ్యాణ్ నగర పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



# కటావారిపాలెంలో పొగాకు బ్యారన్ దగ్ధం

కొండపి, మేజర్ న్యూస్ : కొండపి పంచాయతీ లోని కట్టవారిపాలెం లో గురువారం పొగాకు బ్యారన్ ప్రమాదవశాతు దగ్ధం అయ్యింది. కొండపి ఇంచార్జి అగ్నిమాపకాధికారి కుమార్ తెలిపిన వివరాల మేరకు. గ్రామానికి చెందిన కట్టా సుబ్బారావు చెందిన బ్యారన్ క్యూరింగ్ లో వున్న సమయం లో దట్టంగా పొగలు వచ్చాయి. గమనించిన స్థానికులు కొండపి అగ్నిమాపక కేంద్రానికి సమాచారం ఇచ్చారు. సమాచారం అందుకున్న ఇంచార్జి అగ్నిమాపకాధికారి. సిబ్బంది తో సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తెచ్చారు. బ్యారన్ క్యూరింగ్ లో ఉన్న సమయం లో పొగాకు అల్లి పెట్టిన కర్ర జారి మొద్దు గొట్టం పై పడటం తో దగ్ధం అయ్యిన్నట్లు ఇంచార్జి అగ్నిమాపకధికారి అభిప్రాయం వ్యక్తం చేశారు.ఈ ప్రమాదం లో సుమారు రూ.3.5 లక్షలు ఆస్థి నష్టం జరిగిన్నట్లు భాదితుడు సుబ్బారావు వాపోయారు.



# ఏల్చూరు బాధితులను పరామర్శించిన హనీమిరెడ్డి

సంతమాగులూరు, మేజర్‌న్యూస్: మండలంలోని ఏల్చూరు గ్రామంలో బుధవారం సాయంత్రం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో నలుగురు మృతి చెందగా అద్దంకి వైసిపి ఇన్చార్జి హనీ మీ రెడ్డి గురువారం బాధిత కుటుంబాలను పరమార్శించి వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసి మృతులకు నివాళులర్పించారు ఆయన వెంట మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ విప్పల ముసలారెడ్డి స్థానిక వైసిపి నాయకులు పాల్గొన్నారు.



# ఎస్ఐ మాధవరావుని మర్యాదపూర్వకంగా కలిసిన టిడిపి నాయకులు

కొనకనమిట్ల, మేజర్ న్యూస్: ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన మాధవరావుని గురువారం మండల టిడిపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా ఎస్సై మాధవరావుకు శాలువా కప్పి పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలియజేశారు ఎస్సై ని కలిసిన వారిలో మండల టిడిపి అధ్యక్షులు యాదవ్ మాజీ ఏఎంసి చైర్మన్ చప్పిడి రామలింగయ్య కనకం నరసింహారావు తాతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి గొట్లగట్టు సర్పంచ్ పెరికే సుఖదేవ్ అంకాల రోశయ్య వేంపాటి శ్రీకాంత్ రెడ్డి, దేవిరెడ్డి శ్రీను తదితరులు ఉన్నారు.




# జంకెను మర్యాదపూర్వకంగా కలిసిన వాకా,గుజ్జుల

పొదిలి మేజర్ న్యూస్ : ఏపీఐఐసీ చైర్మన్ నియమితులైన ప్రకాశం జిల్లా వైఎస్ఆర్ పార్టీ అధ్యక్షులు, మార్కాపురం మాజీ శాసనసభ్యులు జంకే వెంకటరెడ్డిని గురువారం మార్కాపురంలోని ఆయన నివాసంలో మరిపూడి ఎంపీపీ వాకా వెంకటరెడ్డి ,జిల్లా సేవాదళ్ అధ్యక్షులు గుజ్జుల సంజీవ రెడ్డిలు మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా వారు జంకేకు పూలమాలవేసి శాలువా కప్పి బొకేలు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.



# జగన్ రెడ్డి దోపిడీ పాలనకు చరమ గీతం పాడాలి

గిద్దలూరు, మేజర్ న్యూస్: రాష్ట్రంలో కొనసాగుతున్న జగన్ రెడ్డి దోపిడీ పాలనకు చరమగీతం పాడాలని గిద్దలూరు టీడీపి ఇంచార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి గారు ప్రజలకు పిలుపునిచ్చారు. బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా గిద్దలూరు మండలం, కంచిపల్లె గ్రామంలో పర్యటించిన అశోక్ రెడ్డి గారు టీడీపి జనసేనల ఉమ్మడి మ్యానిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాలను మహిళలకు, ప్రజలకు వివరించారు. అనంతరం గ్రామ సభలో వారు మాట్లాడుతూ అబద్దపు హామీలతో అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి రాష్ట్రంలో ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధిని గాలికి వదిలేసి ప్రజలను దోచుకోవటమే పనిగా పెట్టుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ పాలనలో అన్నీ వర్గాలను నట్టేట ముంచాడన్నారు. నాడు తెలుగుదేశం హయాంలో ప్రజా సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన పథకాలను రద్దు చేసింది జగన్ రెడ్డి కాదా అని ప్రశ్నించారు. తాను గిద్దలూరు నియోజకవర్గంలో ఎంతో అభివృద్ధి చేశానని, ప్రతీ గ్రామంలో సిమెంట్ రోడ్లు, త్రాగునీటి సమస్యలను పరిష్కారం చేశానని, అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికి సంక్షేమం అందించానని గుర్తు చేశారు. గిద్దలూరు ననియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటానని, ఏ సమస్య వచ్చిన, ఏ సమయంలో వచ్చిన గిద్దలూరులోనే నివాసం ఉంటానని,



రాబోయే ఎన్నికల్లో టీడీపి జనసేనల ఉమ్మడి అభ్యర్థిగా పోటీ చేసే తనకు సైకిల్ గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి, జడ్పీటీసీ సభ్యులు బుడతా మధుసూదన్ యాదవ్, స్థానిక మాజీ సర్పంచులు దప్పిలి శ్రీనివాసరెడ్డి, గోతం శేఖర్, దప్పిలి రమణా రెడ్డి, వైస్ సర్పంచ్ షేక్ బికారి, మరియు మాజీ సర్పంచులు దప్పిలి భాస్కర్ రెడ్డి, చెన్నబోయిన రామకృష్ణ, కాపు నాయకులు దుత్తా బాలఈశ్వరయ్య, కుసుమాల మహానంది యాదవ్, పందనబోయిన భూపాల్ యాదవ్ మరియు టీడీపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాకదలి రా సభను విజయవంతం చెయ్యాలి

## మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు

చీరాల, మేజర్ న్యూస్: చీరాలలో టిడిపి కార్యాలయంలో గురు వారం విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. చీరాల టీడీపీ యువ నాయకులు గౌరి అమర్నాధ్ అధ్యక్షత న సమావేశం జరిగింది.ఈ సందర్భంగా పుల్లారావు మాట్లాడుతూ... 17న ఇంకొల్లులో జరిగే రా కదలిరా సభను జయప్రదం చేయాలని అన్నారు.సీఎం జగన్ కు ఓటమి భయం పట్టుకుంది అన్నారు.చంద్రబాబు సభలను అడ్డుకునేందుకు పోలీసులను ఉపయోగిస్తున్నారు తెలిపారు. ఎన్నికల కోడ్ కోసం ప్రజలందరూ ఎదురుచూస్తున్నారు అన్నారు. రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన సీఎం జగన్ ను శాశ్వతంగా ఇంటికి పంపేందుకు ప్రజల సిద్ధమయ్యారు అన్నారు. టిడిపి జనసేన ప్రభుత్వం కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారు అని అన్నారు.వైసీపీ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయి తెలిపారు. జగన్ బుద్ధి ఎలాంటిదో సొంత చెల్లి షర్మిల నేడు ప్రజల ముందుకు వచ్చి చెబుతుంది తెలిపారు.రాష్టం గాడిలో పడాలంటే చంద్రబాబు సీఎం అవ్వాల్సిందే అని అన్నారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించుకుందామని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గౌరీ అమర్నాధ్,నాతాని ఉమామహేశ్వరరావు, గజవల్లి శ్రీనివాసరావు, డేటా నాగేశ్వరరావు, పార్థసారథి, పద్మిని పాల్గొన్నారు.



# చీమకుర్తిలో మున్సిపల్ కార్మికుల ధర్నా

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః మున్సిపల్ కార్మికుల సమ్మె సందర్భంగా ప్రభుత్వంతో చేసుకున్న ఒప్పందాలపై జి.ఓ.లు విడుదల చేసి అమలు చేయాలని, సమ్మె కాలపు వేతనాలు చెల్లించేందకు చర్యలు తీసుకోవాలని సిఐటియు నాయకడు పి.వెంకట్రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం చీమకుర్తి మున్సిపల్ కార్యాలయం వద్ద మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో దర్నా నిర్వహించారు. మున్సిపల్ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరుతూ ధర్నాలో కార్మికులు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు తప్పెట నరసయ్య, దాసరి వెంకటేశ్వర్లు, కర్ణా ఆంద్రి, పాటిబండ్ల బ్రహ్మయ్య, విజయ, విక్టరు పాల్, ఎలీషా, సామియేలు తదితరులు పాల్గొన్నారు.

ఫోటో ఉంది.




# ర్యాలీలో రవాణా రంగ కార్మికులు పాల్గొనాలి

చీమకుర్తి, మేజర్‌న్యూస్ రవాణా రంగ కార్మికుల పాలిట శాపంగా మారిన క్రిమినల్ చట్టాలకి వ్యతిరేకంగా 16న రైతు, కార్మిక ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జరిగే ర్యాలీలో రవాణా రంగ కార్మికులు పాల్గొనాలని సిఐటియు నాయకుడు పి.వెంకట్రావు కోరారు. కేంద్రప్రభుత్వం డ్రైవర్ల మెడకు ఉరితాడు బిగించే విధంగా బిఎన్ఎస్ 106(1)(2) హిట్ అండ్ రన్ చట్టాన్ని తీసుకొచ్చినదన్నారు. ఈ చట్టానికి వ్యతిరేకంగా రైతులు, కార్మికులతో కలసి రవాణా రంగ కార్మికులు పోరాడాలన్నారు. పోలీస్ స్టేషన్ వద్ద గల స్టాండులో సంతకాల సేకరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ యూనియన్ నాయకులు ఆంజనేయులు, కోటి, గంగయ్య, అంజయ్య, ఆచారి తదితరులు పాల్గొన్నారు.



# ముత్తుముల సమక్షంలో 50 కుటుంబాలు టీడీపి తీర్థం

గిద్దలూరు, మేజర్ న్యూస్: గిద్దలూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీలోకి వలసలు కొనసాగుతూనే ఉన్నాయి. బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా గురువారం రాత్రి గిద్దలూరు మండలం, కంచిపల్లె గ్రామంలో పర్యటిస్తున్న అశోక్ రెడ్డి గారి సమక్షంలో అదే గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ దప్పిలి శ్రీనివాస రెడ్డి మరియు వారి సోదరుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుడు దప్పిలి రమణారెడ్డి గార్లు వారి అనుచరులు 50 కుటుంబాలతో సహా వైకాపాను వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా అశోక్ రెడ్డి టిడిపి కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.. ఈ సందర్భంగా వైకాపాను వీడిన వారు మాట్లాడుతూ గత ఎన్నికల్లో జగన్ రెడ్డి మోసపు మాటలు, అబద్దపు హామీలను నమ్మి వైకాపా గెలుపు కోసం కృషిచేసి గద్దెనెక్కిస్తే నేడు వైసీపీ కార్యకర్తలను, నాయకులను విస్మరించి, రాష్ట్రంలో నిరంకుశ పాలన కొనసాగిస్తున్నాడని, వారి అరాచక పాలనను ఖండిస్తూ రాబోయే ఎన్నికల్లో వైకాపాను ఓడించేందుకు మరియు గిద్దలూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి అశోక్ రెడ్డి గారి గెలుపు కోసం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపిని వీడి టీడీపీలో చేరిన మాజీ సర్పంచ్ గోతం శేఖర్, వైస్ సర్పంచ్ షేక్ బికారి, కాకర్ల నారాయణ, కాకరాయల రంగనాయకులు, మరియు మండల పార్టీ అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి, జడ్పీటీసీ సభ్యులు బుడతా మధుసూధన్ యాదవ్ యాదవ్, మాజీ సర్పంచ్ దప్పిలి భాస్కర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ పాలుగుళ్ళ ప్రతాప్ రెడ్డి, కాపు నాయకులు దుత్తా బాల ఈశ్వరయ్య, రామకృష్ణ యాదవ్, మహానంది, నంది శ్రీను, భూపాల్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.



# రా కదలిరా విజయవంతం చేయాలి

పంగులూరు, మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఈనెల 17న ఇంకొల్లు లో తలపెట్టిన రా కదలిరా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పంగులూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రావూరి రమేష్ అన్నారు. మండలంలోని ముప్పవరం లో మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించారు.



పంగులూరు కు చెందిన మాజీ మండల టిడిపి అధ్యక్షులు చిలుకూరి వీరరాఘవయ్య, మూల వీసాల ఉమ్మయ్య లు తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి మండల నాయకులు కుక్క పల్లి ఏడుకొండలు, చింతల సహదేవుడు, రావూరి రమేష్ లు పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ద్వారానే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని, గ్రామంలోని అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని పోతూ పార్టీ కార్యక్రమాల్లో పాలుపంచుకునేలా కృషి చేయాలని అన్నారు. ప్రతి గ్రామం నుంచి అత్యధిక సంఖ్యలో టిడిపి నాయకులు కార్యకర్తలు తరలివచ్చి రా కదలిరా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు గొట్టిపాటి కాజా స్వామి, బో రెడ్డి ఓబుల్ రెడ్డి, తెలగ తోటి రాధాకృష్ణ, అమర్తపూడి చిన్న, గరిమిడి జగన్మోహన్రావు పలు గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

## జిల్లా జడ్జీను కలిసిన నూతన ఎస్పీ పరమేశ్వర్‌రెడ్డి




ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా నూతన ఎస్పీ బాధ్యతలు స్వీకరించిన పి. పరమేశ్వర రెడ్డి గురువారం జిల్లా జడ్జి ఏ. భారతిని జిల్లా కోర్ట్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. జిల్లా న్యాయశాఖ, పోలీస్ శాఖల సమన్వయంతో పనిచేసి బాధితులకు సత్వర న్యాయం జరిగేలా కృషి చేయడంపై ఇరువురు చర్చించారు. న్యాయ మరియు పోలీసు శాఖల సంబంధ బాంధవ్యాలు మరింత మెరుగుపడేలా చేస్తూ, నేరం చేసిన వారికి త్వరితగతిన శిక్ష పడేలా, బాధితులకు పూర్తి స్థాయిలో న్యాయం అందించేలా పోలీసు శాఖ తరపున కృషి చేస్తామని ఎస్పీ తెలిపారు.

## హెచ్‌ఎం అకౌంట్ పరీక్షకు 17లోపు ఫీజు చెల్లించాలి

### పరీక్షల విభాగపు సహాయ కమిషనర్ శివకుమార్

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రధానోపాధ్యాయుల అకౌంట్ టెస్ట్ కు ఈనెల 17వతేదీలోపు పరీక్ష ఫీజు చెల్లించాలని పరీక్షల విభాగపు సహాయ కమిషనర్ కే.శివకుమార్ తెలిపారు. రెండు పరీక్ష పేపర్లకు 150 రూపాయలు ఒక పేపరుకు వంద రూపాయలను సిఎఫ్ఎంఎస్ ద్వారా ఆన్లైన్లో చెల్లించాలన్నారు. 60 రూపాయలు అదనపు రుసుము తో ఫిబ్రవరి 22వ తేదీ లోపు చెల్లించే అవకాశం ప్రభుత్వం కల్పించిందన్నారు. ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న అనంతరం జిల్లా విద్యాశాఖ కార్యాలయానికి ఫిబ్రవరి 23వ తేదీ లోపు చేర్చాలని కే. శివకుమార్ తెలిపారు.





# నేడు 'మహా సూర్య వందనం'

### పోలీసు పరేడ్ మైదానంలో ఏర్పాట్లను ఎస్పీతో కలిసి పరిశీలించిన కలెక్టర్ దినేష్ కుమార్

ఒంగోలు, మేజర్‌న్యూస్: లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్, భారత్ వరల్డ్ రికార్డ్ నమోదులో భాగంగా యోగ పట్ల అవగాహన పెంపొందించడంలో భాగంగా ఈనెల 16వ తేదీన ఒంగోలు నగరం లోని పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో సుమారు 3 వేల మంది ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులతో నిర్వ హించనున్న మహాసూర్య వందనం కార్యక్రమం ఏర్పాట్లు పటిష్టంగా చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ.ఎస్ దినేష్ కుమార్ పేర్కొన్నారు. గురువారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, జిల్లా ఎస్.పి పి.పరమేశ్వర రెడ్డితో కలిసి ఒంగోలు పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో ఈ నెల 16వ తేదీన ప్రణవ్‌సంకల్ప యోగ సమితి వ్యవస్థాప కులు శ్రీ పతంజలి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న మహా సూర్య వందనం కార్యక్రమ ముందస్తు ఏర్పాట్లను పరిశీలించి, సంబంధిత అధికారులకు తగు సూచనలు ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమానికి హాజరగు విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కల్గకుండా అవసరమైన ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టాలని అధికారులను ఆదేశిం చారు. విద్యార్థులు క్రమపద్ధతిలో సూర్య నమ స్కారాలు చేసేలా ఏర్పాట్లను ప్రణాళికా బద్ధంగా చేపట్టడంతో పాటు హాజరగు విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా త్రాగునీరు, భోజన వసతుల ఏర్పాట్లకు పటిష్టమైన చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమం జరిగే రోజున వైద్య సిబ్బందితో మెడికల్ క్యాంప్‌ను ఏర్పాటు చేయడంతో పాటు అంబులెన్స్‌ను కూడా సిద్ధంగా వుంచాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మరుగుదొడ్ల సదుపాయాలు ఏర్పాటుచేయాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లాకలెక్టర్ మాట్లాడుతూ మహాసూర్య వందనం కార్యక్రమం ఒక మంచి కార్యక్రమం అని, లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్, భారత్ వరల్డ్ రికార్డ్ నమోదులో భాగంగా విద్యార్థుల్లో యోగా పట్ల ఆసక్తి అవగాహన పెంపొందించడం, దాని వలన కలుగు ప్రయోజనాలు తెలియచేయ టంలో భాగంగా ఈ నెల 16వ తేదీన ఒంగోలు నగరంలోని పోలీసు పరేడ్ గ్రౌండ్ నందు సుమారు 3వేల మంది ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులతో సూర్య నమస్కార యోగవందనం కార్యక్రమాన్ని నిర్వ హిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరగు విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు అన్నీ పటిష్టంగా చేపడు తున్నట్లు కలెక్టర్ తెలిపారు.

ఈ మహాసూర్య వందనం కార్యక్ర మంలో హాజరగు పిల్లలు 108సార్లు సూర్య నమస్కారాలు చేస్తారని, అందు కనుగుణంగా గత 9 నెలల నుండి యోగ గురువు శ్రీ పతంజలి శ్రీనివాస్ వారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమంలో పాల్గొను విద్యా ర్థులకు శిక్షణ ఇవ్వడం జరిగిందని, వారు ఫిట్నెస్ సాధించి ముందుకు వచ్చిన విద్యార్థులతో మాత్రమే ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ వివరిం చారు. 108సార్లు సూర్య నమస్కారాలు చేయ టంటే సుమారు ఒకగంట 40నిమిషాల సమయం పడుతుంద న్నారు. సుమారు 3వేల మంది విద్యార్థులు ఈసూర్య నమస్కారాల కార్యక్రమంలో పాల్గొం టారని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ స్థాయి యోగా ప్రముఖులను ఆహ్వా నించడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లా కలెక్టర్ వెంట అడిషనల్ ఎస్పీ నాగేశ్వ రరావు, జిల్లా విద్యా శాఖాధికారి సుభద్ర, డీటీసీ సుశీల, సెట్నల్ మేనేజర్ శ్రీమన్నారాయణ, యోగా గురువుశ్రీ పతంజలి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు రూ.9లక్షలు సీఎం రిలీఫ్ చెక్కులు అందజేసిన బాలినేని



కొత్తపట్నం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ఈతముక్కల గ్రామ ఎస్సీ కాలనీకి చెందిన బందెల మేరమ్మ, బందెల ప్రవీణ్ కుమార్, మేశం దిలీప్ కుమార్, అను ముగ్గురు ఆగస్టు/2023న ఎం నిడమానూరు గ్రామం నుండి ఈతముక్కల గ్రామంకు వచ్చు మార్గంలో రోడ్డు ప్రమాదం జరిగి పై ముగ్గురు చనిపోవడం జరిగింది. వారికి ప్రభుత్వం ద్వారా వచ్చు బీమా సౌకర్యం లేనందున పేద వారైనందున ఈ విషయంలో కొత్తపట్నం మండల కన్వీనర్ ఆళ్ల రవీంద్ర రెడ్డి మాజీ మంత్రి ఒంగోలు శాసనసభ్యులు బాలినేని శ్రీనివాసరెడ్డికి విషయం తెలియ పరచి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సహాయ నిధి నుండి ఆర్థిక సహాయం మంజూరు చేయించి, దాని తాలూకు చెక్కు లను శాసనసభ్యులు బాలినేని శ్రీనివాస రెడ్డి చేతుల మీదగా వారికి అందజేశారు. ముగ్గురు మరణిం చిన రోజు యువనేత బాలినేని ప్రణీత్‌రెడ్డి రిమ్స్ హాస్పటల్‌కి వచ్చి వారిని పరామర్శించి ఖర్చుల నిమిత్తం రూ.60వేలను వారి సొంత ఆర్థిక సహాయం చేశారు.

## నిత్యావసర ధరలతో ప్రజలు కుదేలు : కల్యాణ్ ముత్యాల

### జక్రయ్య హాస్పటల్ ప్రాంతంలో జనచైతన్య యాత్ర పర్యటన



ఒంగోలు, మేజర్‌న్యూస్ : పెరిగిన నిత్యావసర ధరలతో ప్రజలు కుదేలైయ్యారని, మధ్యతరగతి ప్రజల జీవనమే కష్టతరంగా మారిందని జనసేన జిల్లా కార్యదర్శి కల్యాణ్ ముత్యాల అన్నారు. 27వ డివిజన్ అధ్యక్షులు పసుపులేటి మురళి ఆధ్వర్యంలో ప్రజా సమస్యలను తెలుసుకోవడంలో భాగంగా జనచైతన్య యాత్ర 87వ రోజు ఒంగోలులోని 27వ డివిజన్ జక్రయ్య హాస్పిటల్ చుట్టుపక్కల ప్రాంతాలలో పర్యటించారు. ప్రజలతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఐదేళ్ల జగన్మోహన్‌రెడ్డి పాలనలో నిత్యావసర ధరలు పెరిగిపోయి అల్లాడిపోతున్నామని వాపోయారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు నగర జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి చంగళశెట్టి రాఘవ, ఒంగోలు నగర జనసేన పార్టీ కార్యదర్శులు ఆకుపాటి ఉష, షేక్ సుభాని, ఒంగోలు నగర జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శి ఉంగరాల వాసు, జనసేన నాయకులు నరేష్ చెన్ను, 28వ డివిజన్ అధ్యక్షులు కోట సుధీర్, 11వ డివిజన్ అధ్యక్షులు మద్దిపూడి ఉదయ్, 30వ డివిజన్ అధ్యక్షులు గలగల పవన్, 25వ డివిజన్ ఉపాధ్యక్షులు నరేష్ చెన్ను, వీర మహిళలు అనూష, మద్రిపూడి మాధవి, జనసేన నాయకులు తేజ సింగరాజు, అవినాష్ నాయుడు పర్చూరి, శనగల కిరణ్ నాయుడు, అరవింద్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## నేటి సమ్మెను జయప్రదం చేయండి : చుండూరి రంగారావు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : దేశంలో, రైతాంగ, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలు అవలం బిస్తున్న బిజెపి ప్రభుత్వాన్ని తరిమికొట్టి, దేశాన్ని రక్షించాలని నినాదంతో ఈనెల 16వ తేదీన నిర్వహిస్తున్న గ్రామీణ భారత్ బంద్, పారిశ్రామిక సమ్మెను జయప్రదం చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు పివిఆర్ చౌదరి, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి జి. శ్రీనివాసులు పిలుపునిచ్చారు. ఒంగోలులోని ఎల్బీజీ భవన్‌లో గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో వీరు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మూడు నల్ల వ్యవసాయ చట్టాలను రద్దు చేస్తూ లేకపోతే పూర్వకంగా ఇచ్చిన హామీలను తుంగలో తొక్కింద న్నారు. డాక్టర్ స్వామి నరసింహ అమలు చేయకపోగా కార్పొరేట్ సంస్థలు అనుకూల మైన పాలను సాగిస్తుందన్నారు. 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చి కార్మిక హక్కులను హరించి వేశార న్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిం చడంలో విఫలమయ్యారన్నారు. దేశంలో మోడీకి ఒకనిమిషం కూడా పరిపాలన సాగించే హక్కులేదన్నారు. రానున్న ఎన్నికలలో మోడీని గద్దెదించి దేశాన్ని కాపాడాల న్నారు. ఈనెల16 నిర్వహించే బంద్‌ను, సమ్మెలో జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## కరాటేలో గోల్డ్ మెడల్ సాధించిన హేమలత



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణానికి చెందిన సాయి చైతన్య డిగ్రీ కాలేజ్ బిఎస్సి రెండవ సంవత్సరం విద్యార్థిని హేమలత కరాటేలో 29వ ఆల్ ఇండియా లెవెల్ ఓపెన్ కరాటే చాంపియన్షిప్ ఫిబ్రవరి నెల 3, 4వ తేదీల్లో కర్నాటక రాష్ట్రంలో నేషనల్ కరాటే చాంపియన్షిప్‌లో 19 ఇయర్స్ విభాగంలో ఫైట్ స్పారింగ్‌లో గోల్డ్ మెడల్ సాధించిన హేమలతను కరాటే కోచ్ మాస్టర్ భూతరాజు శ్రీనివాసులు, కాలేజ కరస్పాండెంట్ బి.రంగస్వామిరెడ్డి, అధ్యాపకులు అందరూ అభినందించారు. కర్నాటక రాష్ట్రంలో జరిగిన ఈ కార్యక్రమంలో సినీ హీరో సుమన్ స్వయంగా కరాటే మాస్టర్ భూతరాజు శ్రీనివాసులును శాలువాతో సత్కరించి అభినందించారు.